


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 30-05-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 250 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### అమరావతి నిర్మించుకుంటే

# నిధులెందుకివ్వట్లేదు?






మహానాడు సభకు హాజరైన అతిధ మహారథులకు ఆంధ్రా వంటకాలను రుచిచూపిస్తున్న విశాఖ అర్బన్ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర

అమరావతి: అమరావతి నగర నిర్మాణానికి నిధులు ఇవ్వకుంటే తాము పన్నులెందుకు కట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని ప్రశ్నించారు. అమరావతికి రూ.2,500 కోట్లు ఇచ్చామని అసత్యాలు చెబుతున్న అమిత్ షా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ ఎద్దేవా చేశారు. మహానాడు మూడో రోజున అమరావతి నిర్మాణంపై పెట్టిన తీర్మానంపై ఆయన మాట్లాడారు.

రూ.95 వేల కోట్లతో గుజరాత్‌లో డోలేరో నగరాన్ని నిర్మించుకుంటున్న భాజపా నేతలు.. ఓ విగ్రహానికి ఇచ్చినన్ని నిధులు కూడా అమరావతికి ఇవ్వరా? అని ప్రశ్నించారు. సమాఖ్య స్ఫూర్తి అంటే ఇదేనా అంటూ ఎద్దేవా చేశారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో 22 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని.. ప్రజల భాగస్వామ్యంతో.. తక్కువ వ్యయంతో నాణ్యమైన నిర్మాణాలే లక్ష్యంగా రాజధాని నిర్మిస్తున్నామని చెప్పారు.

కిడ్డీ బ్యాంకులో దాచుకున్న డబ్బులను చిన్నారులు.. విదేశాల్లో ఆర్జించిన సంపాదనలో కొంత మొత్తాని ఎన్నారైలు సైతం విరాళాలుగా రాజధాని నిర్మాణం కోసం ఇస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు రూ.75 కోట్ల రూపాయల విరాళాలు వచ్చినట్లు తెలిపారు. రాజధానిలో రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసిన అనంతరం 5 వేల ఎకరాలను విక్రయించుకుని రాజధాని నిర్మాణానికి నిధులు సమకూర్చుకునే అవకాశముందని సీఎం తెలిపారు. రాజధాని నిర్మాణం అంటే గిట్టని, నచ్చని వ్యక్తులు కుట్రలకు పాల్పడుతునా ్నరన్నారు.

ఆఖరు నిమిషంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా మారిన ఓ వ్యక్తి.. బీజేపీకి అదె మైకు, వైకాపాకు తరువాయి 2లో

### బిజెపి తప్పుడు

# ప్రచారం చేస్తోంది

**పోలవరం నిర్మాణం ఆపేదిలేదు**

**మహానాడులో మంత్రి అచ్చెన్నాయుడు**



అమరావతి: మూడో రోజు మహానాడులో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ టీడీపీ కాంగ్రెస్‌తో కలుస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ రాష్ట్రానికి అన్యాయం చేశాయని ఆయన ఆరోపించారు. పదవులు రాలేదని మోత్కుపల్లి నర్సింహులు నీచంగా మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. కొంతమంది ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతు న్నారని, జిల్లాలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాంగ్రెస్ అద్దె మైక్ అని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అనడం దారుణమని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

తమకు ఇష్టంలేకపోయినా రాష్ట్ర ప్రయోజనాలను ఆశించి బీజేపీతో కలిసి పోటీ చేశామని, సీట్లు తగ్గుతాయని తెలిసీ రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీతో

# చంద్రబాబు ప్రధాని కావాలి

- ఆయన సేవలు దేశానికి అవసరం
- జగన్‌కు తాత బుద్ధులే వచ్చాయి
- మహానాడులో ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి



అమరావతి: వైకాపా అధినేత జగన్‌కు తన తాత రాజారెడ్డి లక్షణాలే వచ్చాయని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. విజయవాడలో జరుగుతున్న మహానాడులో ఆయన మాట్లాడుతూ.. జగన్ తీరు పట్ల ఆయన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎంతగానో బాధపడేవారు. ఎవరి మాటా వినని తత్వం జగన్‌ది. వైకాపాలో చేరాలని నాకు జగన్ రాయబారం పంపాడు. నీకు ఎన్ని సీట్లు కావాలన్నా ఇస్తామని విజయసాయిరెడ్డి నా వద్దకు వచ్చారు. కానీ జగన్ సంగతి తెలిసిన నేను దాన్ని తిరస్కరించాను. ఏపీలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయింది. చంద్రబాబుకు ఉన్నంత దూరదృష్టి మరెవరికీ లేదు. తెలుగుదేశం పార్టీ చంద్రబాబు ఆస్తి. తరువాయి 2లో

# అవినీతి రహిత పాలన మాకే సాధ్యం

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ**



శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి రహిత పాలన అందించడం భాజపాకే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. శ్రీవారి దర్శనం కోసం నెల్లూరు నుంచి తిరుమల వెళ్తున్న ఆయనకు చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో భాజపా నాయకులు ఘనస్వాగతం పలికారు. నాయుడుపేట బైపాస్ రోడ్డు కూడలి నుంచి పట్టణ తరువాయి 2లో

# తెదేపా మహా మోసం

**జగన్ పాదయాత్రలో పాల్గొన్న సినీ నటుడు పృథ్వీరాజ్**



భీమవరం: ప్రతిపక్ష నేత జగన్ చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర ప్రస్తుతం పశ్చిమ గోదా వరి జిల్లా భీమవరం నియోజకవర్గంలో సాగుతోంది. 175వ రోజు పాదయాత్రలో ఉన్న జగన్‌ను సినీ నటుడు పృథ్వీరాజ్ కలిశారు. భీమవరం నియోజకవర్గం వీరవాసరం వద్ద జగన్‌ను కలిసిన పృథ్వీరాజ్ జగన్‌తో ముచ్చటిస్తూనే.. చేతిలో చేయి వేసి వైసీపీ జెండా భుజన వేసుకొని పాదయాత్రలో కొనసాగారు. గతంలో వైసీపీ తరపున ప్రచారం చేసిన పృథ్వీరాజ్.. రాబోయే ఎన్నికల్లో వైసీపీ నుంచి ఎమ్మెల్యే టికెట్‌ను ఆశిస్తున్నట్లు తరువాయి 2లో

# వలసలను అరికట్టరేం?

**ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటోంది**

**జనసేన అధినేత పవన్ కల్యాణ్**



రణస్థలం : శ్రీకాకుళం జిల్లా నుంచి ఉపాధి అవకాశాలు లేక వలసలు పోతున్నా కనీసం పట్టింపులేని తెలుగుదేశం ప్రభుత్వంతో ప్రజలకు ఉపయోగం ఏంటని జనసేనాని మండిపడ్డారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా పర్యటనలో అయన రణస్థలంలో పలువురు వలస బాధిత కుటుంబాలను కలిసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ రణస్థలం ప్రాంతంలో భూగర్భ జలాలు కూడా కలుషితం అయిపోతున్నాయి. బోర్లుకి సీలు వేసేశారు. వస్త్రాలు కట్టేసి ఉన్నాయి. ఎందుకంటే ఆ బోర్లలోని నీళ్ళు తాగేందుకు పనికి రావు. వైశాఖ హెచరీస్ వాళ్ళు కలుషితాలని భూగర్భంలో కలిపేస్తున్నారు. తాగేందుకు నీళ్ళు కూడా లేకుండాపోయాయి. అయినా నాయకులు పట్టించుకోవడం లేదు. టిడిపి వాళ్ళు ఏమేమి ఎలా ఎంతకు తరువాయి 2లో



# గ్రామాభివృద్ధి సర్వేలో వైసిపి సర్పంచ్‌లు

## వేములపూడి జిపిడిపి శిక్షణ తరగతులు సక్సెస్




మాట్లాడుతున్న ఎంపీపీ సుకల రమణమ్మ

నర్సీపట్నం : గ్రామాభివృద్ధిలో ప్రజల అవసరాల గుర్తించేందుకు ఇచ్చిన ప్రభుత్వ ఆదేశాలను మండలంలోని వైయస్సార్ సిపి సర్పంచ్‌లు సద్వినియోగం చేసుకున్నారు. నీలంపేట, ఒఎల్‌పురం, యరకన్నపాలెం, వేములపూడి గ్రామాల సర్పంచ్‌లు వేములపూడి గ్రామపంచాయతీలో వినియోగించుకున్నారు. వీధివీధికి తిరుగుతూ ప్రజల అవసరాలను గుర్తించారు. వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. అనంతరం పంచాయతీ సర్పంచ్ బోళెం కుమారిలక్ష్మి అధ్యక్షతన పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ రాబోయే కాలానికి సంబంధించి చేసే ఈ పనులన్నీ ఆన్‌లైన్ ద్వారా సిఎంఎఫ్ఎస్ నందు జతపర్చ తామన్నారు. పారదర్శకంగా పాలన అందించడం, అవినీతి నిర్మూలన సాధ్యపడు తుందన్నారు.

సర్పంచ్, ఎంపిడిఒ, జెడ్పీటీసీ, రూరల్ సిఐ రేవతమ్మ, డిపిఆర్‌సి నుండి ప్రతినిధి మూర్తి తదితరులు ప్రసంగించారు. ప్రజలు సర్వేను ఆహ్వానించి అవసరాలను తెలియ జేశారు. ఆరు టీములు, 36 మంది అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గన్నారు. తొమ్మిది మంది సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ గ్రంధాలయం నూతన భవనం నిర్మించాలి



ఆందోళన చేస్తున్న దృశ్యం

రావికమతం : కొత్తకోట గ్రామంలో అంబేద్కర్ కాలనీలో 1986-1987 సంవత్సరం విశాఖజిల్లా సాంఘిక సంక్షేమశాఖ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ గ్రంధాలయం శిధిలావస్థకు చేరిందని, నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అద్యక్షులు మల్లేటి రాజు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఇప్పటికీ ఎన్నిసార్లు దరఖాస్తులు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదన్నారు. కావున మా కాలనీలో శిధిలావస్థలో ఉన్న భవనము స్థలంలో కొత్త భవనం నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులు నుండి గానీ ఎమ్మెల్యే, ఎంపి గానీ, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ నిధులు నుండి గానీ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నుండి గానీ, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నుండి గానీ సుమారు 10 లక్షలు నిధులు మంజూరు చేసి భవన నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

ఈ విషయమై చోడ వరం ఎమ్మెల్యే, కలెక్టర్, విశాఖజిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిడి, నర్సీపట్నం సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్‌డబ్ల్యూఒ, రావకమతం అభివృద్ధి అధికారికు వినపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.అప్పారావు, టి.శేఖర్, దేవ, నాగ రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి

# ఉచిత గ్యాస్ పంపిణీ

భీమునిపట్నం : ప్రధానమంత్రి ఉజ్వల యోజన క్రింద అర్హులైన వారందరికి రూ.1860లకే గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నట్లు భీమునిపట్నం హెచ్ పి గ్యాస్ డీలర్ పి.వి రమణయ్య తెలిపారు. చిట్టివలస అంబేడ్కర్ ఉన్నత పాఠశాల ఆవరణలో లబ్ధిదారులకు ఈ పథకం వినియోగంపై మోదీ దూరదర్శన్ లో చేసిన ప్రసంగం చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు కుల ధృవీకరణ పత్రం భీమిలి చిన్న బజార్ వద్ద ఉన్న కేంద్రానికి పైసా చెల్లించకుండానే బ్యాంకు రుణంపై గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని తెలిపారు. బి.సి లకు అవకాశం లేకపోయినా ధరఖాస్తు చేసిన వెంటనే గ్యాస్ పొయ్యి, సిలిండర్ అందించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని చెప్పారు.

# 31న మండల సమావేశం


నాతవరం : ఈ నెల 31న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపిడిఒ లోకుల యాదగిరీశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# నర్సీపట్నంలో ప్రత్యేక గస్తీ

## సిఐ సింహాద్రినాయుడు

నర్సీపట్నం : పిల్లల అపహరించే వ్యక్తులు, పార్థివ్‌గ్యాంగ్ తిరుగుతున్నాయంటూ వదంతులు వస్తున్న నేపథ్యంలో ప్రజలు ఈ వదంతులు నమ్మకుండా భరోసా కల్పించేందుకు ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేసినట్లు నర్సీపట్నం టౌన్ సిఐ ఎస్.సింహాద్రినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఒక బృందం శారదానగర్,పెదబొడ్డేపల్లి ప్రాంతంలో, మరో బృందం నర్సీపట్నం, బలిఘట్టం ప్రాంతాల్లో పర్యవేక్షణ చేస్తుందన్నారు. రాత్రి గస్తీ కూడా పెంచుతున్నామన్నారు. ఇటీవల ఐదుగురు సిబ్బందిని అదనంగా నియమించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు మరెన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

# ఘనంగా గంగాలమ్మతల్లి పండుగ



గంగాలమ్మ తల్లి పండుగలో పాల్గొన్న ఎస్సై

నాతవరం : ప్రతీ మూడు సంవత్సరాలకొకసారి జరిపే గంగాలమ్మ తల్లి పంగడను నాతవరం గ్రామస్థులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గంగాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పలువురు ప్రముఖులతో పాటు ఎస్సై వి.సత్యనారాయణ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

మొదటి పేజీ తరువాయి

# అమరావతి నిర్మించుకుంటే కేంద్రం నిధులెందుకివ్వట్లేదు?

సొంతమైకులా మాట్లాడుతున్నారని కన్నా లక్ష్మీనారాయణను ఉద్దేశించి సీఎం వ్యాఖ్యానించారు. వీరి కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు.

### కేంద్రానివి దుర్మార్గపు చర్యలు

విభజన హామీలు నెరవేర్చాలని అడిగితే కేంద్రం దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోందని తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. మహానాడు చివరిరోజు ప్రజా రాజధాని- మన అమరావతి- ఆనంద నగరం అనే అంశంపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ సహా కేంద్రానికి సమర్పించిన ఆధార సహిత యూసీలను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు పార్టీ శ్రేణులనుద్దేశించి మాట్లాడుతూ.. తెలుగు వారికి ఓ విశ్వనగరం ఉండాలన్న ఉద్దేశంతోనే అమరావతిని నిర్మిస్తున్నాం. మనం ఇచ్చిన పిలుపుతో రైతులు ఏకంగా 33 వేల ఎకరాలు అప్పగించేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. తెదేపా ప్రభుత్వం మీద




ప్రజలకున్న విశ్వసనీయతను ఇది తెలియజేస్తోంది. అమరావతిలో ఎన్నో ప్రముఖ విద్యాసంస్థలు ఏర్పాటు అవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్యులతో ఆస్పత్రులు వస్తున్నాయి. అమరావతిలో అనుకున్న పనులన్నీ పూర్తి కావాలంటే మొదటి విడత రూ.45వేల కోట్లు ఖర్చు పెట్టాలి. కేంద్రం సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తోంది. ఇచ్చిన యూసీలన్నీ తప్పని చెబుతోంది. గుజరాత్‌కు ఇష్టం వచ్చిన రీతిలో నిధులు కేటాయిస్తారు.. మనం రాజధాని కోసం అడిగితే మాత్రం రూ.1500 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటారు. మన రాష్ట్రంలోని కొన్ని పార్టీలు పదవుల కోసం పాకులాడుతూ కేంద్రానికి వత్తాసు పలుతుకున్నాయి. రాష్ట్రం ప్రయోజనాలకు ఎవరు అడ్డుతగిలినా ఊరుకునేది లేదు అని హెచ్చరించారు.

## వలసలను అరికట్టరేం?

పెడుతున్నారు. ప్రకృతిని ధ్వంసం చేసే పరిశ్రమలు పెడుతున్నారు. ఉత్తరాంధ్ర ప్రజలంటే నిర్లక్ష్యం అయిపోయింది. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు పట్టించుకోకపోయినా పాలకులు చూస్తూ ఉంటున్నారు. గతంలో తెలంగాణ విషయంలోనూ ముఖ్యమంత్రి ఇలాగే చేశారు... నిధులు, నీళ్ళు ఇవ్వలేదు కాబట్టే విభజన వచ్చింది. ఇప్పుడు ఉత్తరాంధ్రకీ ఇలాగే అన్యాయం చేస్తున్నారు. అంతా అమరావతికే చేస్తున్నారు. అభివృద్ధిలో సమానత్వం చూపించకపోతే మళ్ళీ వేర్పాటువాదనలు వచ్చే ప్రమాదం ఉంది. ఆ పరిస్థితి తీసుకురావద్దు. ఉత్తరాంధ్ర అంటే ఎందుకింత కోపమో ముఖ్యమంత్రి చెప్పాలి. ఇక్కడి నాయకుల ఆస్తులు పెరుగుతున్నాయి. సగటు ప్రజలు మాత్రం వలసలు పోవాల్సివస్తోంది. ఇసుక మాఫియా దోపిడీకి భూమాత రక్తం కారుస్తోంది. ఇసుక తవ్వి తవ్వి తీసుకుపోతుంటే నేల ఎర్రబడింది. అణు విద్యుత్ కేంద్రం పెట్టించి, కాలుష్యకారక పరిశ్రమలు పెట్టించి ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు. ఇలా అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం. కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమల యజమానులు ఆలోచించుకోవాలి.. మీ అందరినీ చట్టం పరిధిలోకి తెస్తాం. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోండి. మేం పరిశ్రమలకి వ్యతిరేకం కాదు... పర్యావరణాన్ని కాపాడాలి. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు పాటించి ప్రజల ఆరోగ్యం కాపాడాలి. ముఖ్యమంత్రికి ఒకటే చెబుతున్నా... మీరు ప్రజల విశ్వాసం కోల్పోయారు. ఆంధ్రప్రదేశ్ లో మరోసారి వేర్పాటు ఉద్యమాలు రాకుండా సమాన అభివృద్ధి జరగాలి. జనసైనికుల తల్లితండ్రులకి పెన్షన్లు ఆపేశారు. జనసైనికుల్ని అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. గత ఎన్నికల్లో మీ భుజం కాస్తే ఆ భుజం నరికేశారు. రండి.. రాబోయే ఎన్నికల్లోనే మనం తేల్చుకుందాం. మా జనసేన ఆశా వర్కర్స్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, అధ్యాపకులు, మహిళలు, దివ్యాంగులు, రైతులు, యువత... ఇలా అందరి సంక్షేమం కోసం కృషి చేస్తుంది అన్నారు.

## బిజెపి తప్పుడు ప్రచారం చేస్తోంది

కలిసి పోటీ చేసిన విషయాన్ని ప్రజలు గుర్తించాలని అచ్చెన్నాయుడు అన్నారు. నాలుగేళ్లు ఎందుకు ఊరుకుంటున్నారని చాలా మంది విమర్శలు చేస్తున్నారని, మొదటి ఏడాదే కేంద్రాన్ని గట్టిగా నిలదీస్తే హోదా వచ్చేదని అంటున్నారని, అలా చేస్తే ఈ మాత్రమైనా అభివృద్ధి జరిగేది కాదని మంత్రి పేర్కొన్నారు. రాజధాని, పోలవరం నిర్మాణం... ఇవన్నీ సాధించడానికి ఓపిక పట్టి ఇంతవరకు మోదీతో కలిసి పనిచేశామని అచ్చెన్నాయుడు వివరించారు. నాలుగేళ్ల తర్వాత మోదీ నమ్మక ద్రోహం చేశారని మంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు

## చంద్రబాబు ప్రధాని కావాలి

.దాని వారసుడు కచ్చితంగా లోకేశే. చంద్రబాబు తర్వాత లోకేశ్ ముఖ్యమంత్రి అయితే తప్పేంటి? అని అన్నారు. జగన్ మాట్లాడితే చంద్రబాబు రెండెకరాల నుంచి లక్షల కోట్ల ఆస్తి సంపాదించారని ఆరోపిస్తున్నారు. పెట్రోల్ బంకులో పనిచేసిన ధీరూబాయి అంబానీ లక్షల కోట్ల ఆస్తి సంపాదించలేదా?. ఆస్తులు సంపాదించుకుంటే తప్పేంటి. దేశం బాగుపడాలంటే చంద్రబాబు ప్రధానమంత్రి కావాలి. రాష్ట్రానికి ఇన్నాళ్లు ముఖ్యమంత్రిగా చేశారు... ఆయన సేవలు దేశానికి అవసరం. నరేంద్రమోదీ ప్రధానిగా ఉన్నంతవరకు ప్రత్యేక హోదా రాదు. ఈ విషయం నాలుగేళ్ల క్రితమే నేను చెప్పా. చంద్రబాబు దయతోనే ఏపీలో భాజపాకు కొన్ని సీట్లయినా వచ్చాయి. కియా పరిశ్రమ అనంతపురం జిల్లాకు రావడానికి కారణం చంద్రబాబే. మోదీ కియా ప్రతినిధులకు ఐదుసార్లు ఫోన్ చేసి గుజరాత్‌లో ప్లాంట్ పెట్టాలని ఒత్తిడి చేసినట్లు వారే చెప్పారు. దేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లాను చంద్రబాబు సస్యశ్యామలం చేస్తున్నారు. కోనసీమను తలపించేలా తీర్చిదిద్దుతున్నారు అని జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు.

## తెదేపా మహా మోసం

తెలుస్తోంది. సినీ నటుడు, దర్శకుడు పోసాని కృష్ణ మురళి కూడా ఇటీవల జగన్‌ను కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

దుర్గమ్మ వారధి ఊగి పోయిందంటే..

అనంతరం పృథ్వీ మాట్లాడుతూ.. వైఎస్ జగన్ పాదయాత్రకు ప్రజాస్పందన వెల్లువెత్తుతోంది. మండుటెండలను లెక్కచేయకుండా.. వైఎస్ జగన్ పాదయాత్రకు జనం పోటెత్తుతున్నారు. ప్రజల కోసం ఏదో చేయాలనే సంకల్పమే ఆయన్ను ముందుకు నడిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే అధికారం. ఇది మామూలు వ్యక్తులకు సాధ్యం కాదు. పేదల కష్టాలు తెలిసిన వాడే నిజమైన నాయకుడు. వైఎస్ జగన్ జననేత. మాట తిప్పని, మడమ తిప్పని మహాయోధులు ఎన్టీఆర్, వైఎస్ఆర్ మాత్రమే. నేను చూసిన గొప్ప ముఖ్యమంత్రులు వారిద్దరే. కృష్ణా జిల్లాలో కనకదుర్గమ్మ వారధి ఊగి పోయిందంటే జగన్‌కు ఏ స్థాయిలో జనాదరణ ఉందో అర్థమవుతోంది అని తెలిపారు.

## అవినీతి రహిత పాలన మాకే సాధ్యం

వీధుల గుండా ఏపీ సీడ్స్ కూడలి వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏపీ సీడ్స్ కూడలిలో భాజపా పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం కన్నా మాట్లాడుతూ.. సొమ్ము ఒకరిది - సోకు ఒకరిది అన్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామీణ ప్రాంతాలు, శ్మశాన వాటికలు, మరుగుదొడ్లను అభివృద్ధి చేస్తుంటే వాటికి చంద్రన్న పేరు పెట్టడం బాధాకరమన్నారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో భాజపా అభివృద్ధి చేస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు అసత్య ప్రచారం చేయడం తగదన్నారు.

# కళాశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రోలుగుంట : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రధమ సంవత్సరం అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని, దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బానోతు సుజాత తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. తమ కళాశాలలో గల హెచ్ఈసి, సిఈసి, బైపిసి, ఎంపిసి నాలుగు గ్రూపులకు ఇంగ్లీషు, తెలుగు మీడియం బోధన అవకాశం ఉందన్నారు. నిష్ణాతులతో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేలా మెరుగైన బోధన ఉచితంగా అందించి మంచి ఫలితాలు తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు.

# ఘనంగా మోదకొండమ్మ తల్లి పండుగ



రోలుగుంట : దిబ్బపాలెంలో ఘనంగా మోదకొండమ్మతల్లి తల్లి పండుగను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఘటాలను గ్రామాల్లో ఊరేగించారు. పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజల చేయడంతో పాటు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.




# బుచ్చియ్యపేట మండలంలో జ్ఞానధార కార్యక్రమం

చీడికాడ : మండలంలో వడ్డాది కెజిబి లియస్. దిబ్బిడి బీసీ హాస్టల్‌లో జ్ఞానధార నవరణాత్మక విద్యనందించాలని ప్రభుత్వ సంకల్పంతో డి1, డి2 విద్యార్థులను 5 నుంచి 6కి వచ్చే వారు, 9 నుంచి 10కి వచ్చేవారు వెనుకబడి వున్న విద్యార్థులను గుర్తించి జ్ఞానధారకి రప్పించడం జరిగింది. సబ్జెక్టు వారీగా టీచర్లు, ఎస్ఎస్ఎ నుంచి పిటిఐలను విధుల్లోకి తీసుకుని ఆయా సబ్జెక్టుల వారీగా నిష్ణాతులను గుర్తించి వారిచే విద్యాబోధన చేసి రాత్రిపూట బస చేయించి వారికి విద్యతో పాటు ఆహారం అందించి చదువు చెప్పడమే జ్ఞానధార ముఖ్య ఉద్ధేశ్యమని ప్రారంభిస్తూ ఇన్‌ఛార్జి ఎంఇవో పి.వి.శేషుబాబు అన్నారు.

# సమాచార ప్రచార ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులుగా మాకిరెడ్డి బుల్లిదొర

గొలుగొండ : జిల్లా సమాచార ప్రచార ఐక్యవేదిక గౌరవాధ్యక్షులుగా నర్సీపట్నం ప్రముఖ న్యాయవాది మాకిరెడ్డి బుల్లి దొరని నియమించుకున్నట్లు జిల్లా అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణనాయుడు తెలిపారు. మంగళవారం గొలుగొండలో ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి సమాచారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పలు మండలాల్లో ఇప్పటికే కమిటీలను నియమించడం జరిగిందన్నారు. మిగలిన మండలాల్లో కూడా రెండు మూడు రోజుల్లో కమిటీలు ఎంపిక పూర్తి చేస్తామన్నారు. ఈనెల 31వ తేదీన నర్సీపట్నం మార్కెట్ యార్డ్లో ఎంపికైన సభ్యులకు అందరికీ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సభ్యులకి సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో విశ్రాంతి ఐఎఎస్ అధికారితో సమాచార హక్కు చట్టం గురించి సభ్యులకు వివరిస్తారన్నారు. సమావేశానికి ఎంపికైన సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## టీడీపీ హయాంలో అభివృద్ధి ఏమి లేదు

రోలుగుంట : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా చేసింది ఏమి లేదని వైసిపి చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అన్నారు. మంగళవారం మండలంలో ఎంకె.పట్నం, బిబి.పట్నం, రత్నంపేట, ఒడ్డిప, బుచ్చంపేట గ్రామంలోని పంచాయతీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జన్మభూమి కమిటీల ఆదిపత్యం అధికమైందన్నారు. అర్హులకు కాకుండా అనర్హులకు ఈ కమిటీలు ఎంపిక చేస్తున్నారన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead

| | |
|---|---|
| 01. Tender Notice No. | : T.N.No.13/2018-19/SE(W)/EE-I (Works)/DB, Dt.28-05-2018 |
| 02. Number of works | : 15 Works |
| 03. Value of Works | : Rs.246.31 Lakhs |
| 04. Date and time for Downloading Starting | : 29-05-2018 @ 11.00 AM |
| 05. Last date and time for Downloading | : 14-06-2018 @ 04.30 PM |
| 06. Last date and time for Bid Submission | : 14-06-2018 @ 05.00 PM |
| 07. Tender Opening date and time | : 14-06-2018 @ 05.30 PM |

The interested parties can obtain the copy of the tender notice in all working hours and days from the Executive Engineer-I Section. The bidders may also participate in the tenders by downloading the tender schedules from Corporation website www.apeprocurement.gov.in

SE(W)

స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ

స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం - స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం

## ఉరి వేసుకుని యువకుడు మృతి

ఆలమూరు : మండల పరిధి జొన్నాడ గ్రామానికి చెందిన యాళ్ళ వీరవెంకట రమణ (37 సం॥లు) అనే యువకుడు తనయొక్క బావతో తగాయిదాలు పడి, మనస్తాపం చెంది జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి 10గంటల సమయంలో తన ఇంటిలోని ఫ్యానుకు ఉరివేసుకుని మృతి చెందాడు. దీనిపై ఎస్.ఐ. పి.దొరరాజు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# 19వ వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు

**శివానంద ఆశ్రమం, లయన్స్ బ్లడ్ బ్యాంక్, రాంనగర్, నెహ్రూనగర్‌లలో పర్యటన**

**డ్రెయిన్ మరమ్మతులు, మేన్‌హోల్స్ ఏర్పాటు చేయండి**

**ఆరు పార్కు స్థలాలను పరిశీలించిన కమిషనర్**

**షటిల్, వాలీబాల్ కోర్టులు ఏర్పాటుకు హామీ**

**పార్కులలో పేరుకుపోయిన చెత్తా చెదారాలను తొలగించాలి**

**జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం : జివియంసి పరిధి జోన్-3 కు చెందిన 19వ వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన శివానంద ఆశ్రమం, లయన్స్ బ్లడ్ బ్యాంక్, రాంనగర్, నెహ్రూనగర్‌లలో పర్యటించి పలు సూచనలు చేశారు. బ్లడ్‌బ్యాంక్ వద్ద డ్రెయిన్‌కు మరమ్మత్తులు నిర్వహించి, మేన్‌హోల్స్ ఏర్పాటు చేయడం ద్వారా వర్షం నీరు ప్రవాహానికి అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా కాలనీ కి చెందిన ఆరు పార్కులను కమిషనర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. పార్కులలోని చెత్తా చెదారాలను ఎత్తి పరిశుభ్రపరచాలని ఆదేశించారు. షటిల్ కోర్టు, వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేయడం ద్వారా ఆటలు ఆడుకొనేలా చూడాలని కోరారు. అవసరమైన చోట మరమ్మత్తులు నిర్వహించి పార్కులను వినియోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం నెహ్రూనగర్ సాంస్కృతిక సంఘం, శ్రీరామ క్రిష్ణ పరమహంస సాంస్కృతిక సంఘం, నెహ్రూనగర్ వర్కింగ్ విమెన్స్ హాస్టల్, డ్రయివర్స్ క్వార్టర్స్ మరమ్మత్తులు నిర్వహించాలని పేర్కొన్నారు.

రాంనగర్, నెహ్రూనగర్ మధ్యనున్న స్థలాలను సక్రమంగా వినియోగించాలని కోరారు.

పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఇ.ఇ గణేష్ కుమార్, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, ఏసిపి సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధి సుజాత, తదితరులు పాల్గొన్నారు.



విశాఖ పార్లమెంట్ జిల్లా సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా నియమితులైన 56వవార్డుకు చెందిన పూర్ణానందశర్మను అభినందిస్తున్న విశాఖ నగర వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మళ్ళ విజయ ప్రసాద్



విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 68వ వార్డుకు చెందిన యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విశాఖ నగర వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు డా:విజయప్రసాద్ మళ్ళ, వైకాపా నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి.

# గీతం న్యాయ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

విశాఖపట్నం : న్యాయవాద వృత్తిలో ప్రవేశించాలనే వారికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం స్కూల్ ఆఫ్ లా ఐదేళ్ల న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశాలను కల్పిస్తోంది. ఆర్ట్స్ మరియు కామర్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసిన వారికి సహితం న్యాయ విద్యను అభ్యసించేందుకు అవకాశం లభిస్తోంది.

గీతం విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల స్కూల్ ఆఫ్ లా 2018-19 విద్యా సంవత్సరానికి న్యాయ విద్యా కోర్సులకు అడ్మిషన్లను నిర్వహిస్తోంది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) అనుమతితో నిర్వహిస్తున్న న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశానికి వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు అధికంగా ఆసక్తి కనబరుస్తున్నారు. గీతం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బి.ఎ., ఎల్ఎల్‌బి (ఆనర్స్) కోర్సును, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ తో కలసిన ఎల్ఎల్‌బి ఆనర్స్ కోర్సును, మూడేళ్ల ఎల్ఎల్‌బి కోర్సును, రెండేళ్ల ఎల్ఎల్ఎమ్ (ఐపిఆర్ & ఎడిఆర్) కోర్సును నిర్వహిస్తున్నారు. కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2018) లేదా లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్ (ఎల్‌శాట్-2018) లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పై కోర్సులలో నేరుగా ప్రవేశాలు కల్పిస్తామని స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ వై.సత్యన్నారాయణ తెలిపారు.

**గీతం స్కూల్ ఆఫ్ లా ప్రత్యేకతలు:**

న్యాయ విద్యా కోర్సులలో ప్రత్యేక అంశంగా డ్రాఫ్టింగ్, ప్లీడింగ్, కన్వేన్సింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ లా గౌరవ ప్రొఫెసర్లుగా దేశంలోని ప్రముఖ న్యాయ కోవిదులు వ్యవహరిస్తున్నారని వారితో త్వరలో ప్రత్యేక న్యాయ అంశాలపై ప్రసంగాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. న్యాయ విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కోటి రూపాయలతో గ్రంధ సముదాయాన్ని ఏర్పాటు చేశామని అలాగే ప్రత్యేక మూట్ కోర్టు హాల్‌ను నిర్మించామని పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ రాష్ట్రాలకు చెందిన వంద మందికి పైగా విద్యార్థులు గీతం స్కూల్ ఆఫ్ లా లో న్యాయ విద్యను అభ్యసిస్తున్నారని డైరక్టర్ తెలిపారు.

గీతం స్కూల్ ఆఫ్ లా లో ప్రవేశం పొందగోరే వారు వివరాలకు గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను పరిశీలించ వచ్చునన్నారు.

# జక్కా వెంకయ్య మృతి ప్రజా ఉద్యమానికి తీరని లోటు

## సంతాపం సభలో వక్తలు



విశాఖపట్నం : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీనియర్ నాయకులు నెల్లూరు జిల్లా ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకయ్య మంగళవారం మృతి చెందారు. నేడు మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ జరిగింది. సంతాప సభలో వెంకయ్య చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు పీతల అప్పారావు పూలమాల వేసి నివాళిర్పించారు. ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. జక్కా వెంకయ్య మృతి పార్టీకి, ప్రజా ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.లోకనాధం కొనియాడారు. వారి ఆశయాలను కొనసాగించి పార్టీ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేసుకోవడమే ఆయనకు అర్పించే నివాళి అని తెలిపారు. వెంకయ్యకి 88 సంవత్సరాలు. పిన్న వయస్సులోనే మార్క్సిస్టు సిద్ధాంతం పట్ల ఆకర్షితులై డాక్టర్ రామచంద్రారెడ్డి, జెట్టి శేషారెడ్డిల సహచర్యంతో ప్రజా ఉద్యమాల్లో పనిచేసారు. పుచ్చలపల్లి సుందరయ్యతో అత్యంత సన్నిహిత సంబంధాలు పెట్టుకొని వారి మార్గదర్శకత్వంలో నెల్లూరు జిల్లా ఉద్యమాన్ని పునర్ని ర్మించారు. తాను స్వతహాగా భూస్వామ్య కుంటుంబంలో పుట్టినా ఆ లక్షణాలన్నింటినీ వదిలేసి కార్మికవర్గ దృక్పధాన్ని అలవర్చుకొని తన జీవితాన్ని ఆదర్శవంతంగా కొనసాగించారు. జిల్లాలో అతివాద మితవాద చీలికలతో సిపిఐ(యం) బాగా బలహీనపడిన స్థితిలో ఒకరిద్దరి సహాయంతో ఒంటిచేత్తో పార్టీని పునర్నిర్మించారు. నెల్లూరులో కార్మికోద్యమాలను, గ్రామాల్లో వ్యవసాయకూలీల ఉద్యమాలను చేపట్టారు. జిల్లాలో చురుగ్గా ఉన్న విద్యార్ధి కార్యకర్తలను రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు పంపించి విద్యార్ధి ఉద్యమాన్ని బలోపేతం చేసారు. అనేక కూలిపోరాటాలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు శాసన సభ్యునిగా ఎన్నికై ప్రజలకు నిస్వార్థ సేవ ద్వారా ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. గుంటూరు జిల్లా కార్యదర్శిగానూ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా కేంద్రకమిటీ సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన అర్థశాస్త్రం, సమాజపరిణామం, గతితార్కిక, చారిత్రిక భౌతికవాదం వంటి రాజకీయ తరగతులు విద్యార్థులకు సులభతరంగా అర్ధమయ్యే రీతిలో చెప్పేవారు. ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన ఆశయాల సాధనకై ఉద్యమాలను ముందుకు తీసుకు వెళ్తామన్నారు.

ఈ సభలో ప్రజాశక్తి విశాఖ ఎడిషన్ పూర్వ మేనేజర్ ఎస్.సుధాకర్, సిపిఎం నగర కమిటీ సభ్యులు పి.మణి, అక్కయ్యపాలెం జోన్ కన్వీనర్ ఎం.ప్రదీప్, యుఎస్ఎన్‌రాజులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అనపర్తి అప్పారావు, కె.కుమారి, పి.వెంకటరావు, బేగం, రమణమ్మ, సుజాత, నాయుడు, అప్పలరాజు, పార్టీ నగర ఆఫీస్ కార్యదర్శి వై.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3వతేదీన సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష

**- జిల్లాలో 27 కేంద్రాలు - 11,566 అభ్యర్థులు**

**- నిబంధనలను అతిక్రమించరాదు - జిల్లా కలెక్టరు ఆదేశాలు**



విశాఖపట్నం : జూన్ 3వతేదీన జరగనున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమనరీ పరీక్ష కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులకు ఆదేశించారు. ఈ పరీక్ష 3వతేదీన ఉదయం 9.30 నుండి 11.30 వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. విశాఖ పట్నం జిల్లాలో 27 కేంద్రాల్లో నిర్వహించనున్న ఈ పరీక్షకు 11,566 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అంధుల కోసం బుల్లయ్య కళాశాలలో కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఏర్పాట్లపై అధికారులతో మంగళవారం కలెక్టరేట్ నందు అధికారులతో సమన్వయ సమావేశం కలెక్టర్ నిర్వహించారు. పరీక్షకు పరిశీలకులుగా ఇద్దరు ఐఎఎస్ అధికారులైన కె.రాంగోపాల్, జె.శ్యామలరావులను కమిషన్ నియమించిందన్నారు. పరీక్ష హాలులోకి అభ్యర్థులను ఉదయం 9.10 గంటల నుండి 9.20 వరకు, మధ్యాహ్నం 2.10 గంటల నుండి 2.20 వరకు అనుమతిస్తారని తెలిపారు. పరీక్ష సమయంలో నిరంతర విద్యుత్తు సరఫరా వుండేలా చూడాలని, కేంద్రాల వద్ద తాగునీరు ఏర్పాటు, టాయిలెట్లు తప్పక వుండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో నిబంధనలను పాటించి పరీక్షను ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, ప్రత్యేక ఉప కలెక్టర్లు, పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాళ్ళు, పోలీసు, పోస్టల్ అధికారులు, ఇతర సిబ్బంది హాజరైనారు.

# శ్రీమహాకామేశ్వరీ పీఠంలో జ్యేష్ఠ పౌర్ణమి పూజలు, జ్యేష్ఠాభిషేకాలు

పెందుర్తి : సాధుమతం దరి శ్రీమహాకామేశ్వరీ పీఠంలో అధిక జ్యేష్ఠ మాసపూజలు పీఠం అధిష్ఠాన దేవత శ్రీ మహాకామేశ్వరి దేవికి, అమ్మవారి పరివార దేవతలకు జ్యేష్ఠాభిషేకంను, మహర్షి యద్దనపూడి అయ్యన్నపంతులు స్వీయ పర్యవేక్షణలో జ్యేష్ఠాభిషేకం నిర్వహించారు. తొలుత భక్తులచేత గోపూజ నిర్వహింపజేశారు. తదనంతరం పౌర్ణమి సందర్భంగా 'నవావరణార్చన' నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆశ్లేషాజన్మనక్షత్ర పూజలు - కాలసర్ప దోష నివారణ - నాగశాంతి మహాయజ్ఞం నిర్వహించారు.

# సిఐటియు ఆధ్వర్యంలో విఆర్ఏలు రాస్తారోకో




భీమునిపట్నం : భీమిలి తాహసిల్దారు కార్యాలయం వద్ద సి.ఐ.టి.వు ఆధ్వర్యం లో విలేజ్ రెవెన్యూ సహాయకులు ధర్నా నిర్వహించి వాళ్ళ సుమారు పది డిమాండ్ లతో వినతి పత్రం తాహసిల్దారు గంగాధర్ కు అందజేసారు. అనంతరం సి.ఐ.టి.వు నాయుకులు, వి.ఆర్ ఏ లు ర్యాలీ గా తహసిల్దార్ కార్యాలయం నుండి బయలుదేరి మంత్రి ర్యులు గంటా క్యాంపు కార్యాలయం వద్ద దర్నా నిర్వహించి నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎ.పి.గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం గౌరవ అద్యక్షులు రవ్వ నరసింగరావు మాట్లాడుతూ వి.ఆర్. ఏ.సంఘానికి ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందం ప్రకారం కనీస వేతనం 18 వేలు,పి.ఎఫ్.వి.ఆర్. ఓ.అటెండ్ ర్ల ప్రమోషన్ లు 70 శాతం అమలు చేయాలని, అలాగే ఇతర సదుపాయాలు తెలంగాణ తరహాలో అమలు చేయా లని కోరుతూ విశాఖ జిల్లాలో 1180 మంది రాష్ట్రంలో సుమారు 28 వేల మంది వి ఆర్ .ఏ లు ఉన్నారని, వీరంతా ఇప్పుడున్న వేతనాలు చాలక నానా ఇబ్బందులు పడుతున్నారని.ఇప్పుడున్నధరలకు అను గుణంగా కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని ప్రభుత్వం వేసిన కమిషన్ చెప్పిందని, దానిని అమలు చెయాలని, ఇప్పుడు ఇస్తున్న ఆరువేలు తో వి ఆర్ ఏ లు ఎలా బతకాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భీమిలి మండలం విఆర్ ఏల అధ్యక్షులు పి.ఎర్రయ్య, పద్మనాభం మండలం విఆర్ఏల అద్యక్షులు ఏ.సత్యం, విశాఖ జిల్లా డివిజన్ అధ్య క్షులు పి.అప్పల రాజు, సి.ఐ.టి.వు నాయకురాలు, బాగం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### జూన్ 1న సర్వసభ్య సమావేశం

కొయ్యూరు : జూన్ 1న జరగనున్న సర్వసభ్య సమావేశానికి ఎంపిటిసి, సర్పంచ్ లకు సమాచారం అంద జేసి వారిని సమావేశానికి హాజరయ్యేలా అందరూ సెక్రటరీలు కృషి చేయాలని ఎంపిడిఒ జెజె.ఇమ్మానుయేల్‌కోరారు. ఈ నెల 21న జరగవలసిన సమావేశం కోరం లేక ఆగిపోవడం వల్ల వాయిదా పడి జూన్ 1కి మార్చడం జరిగిందన్నారు. మండల పరిధిలోని అధికారులందరూ ఈ సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని కోరారు.

**కొనసాగుతున్న హోదా పోరు**

యలమంచిలి రూరల్ : రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం చేసిన పోరాటం యల మంచిలిలో కొనసాగుతుంది. టీడీపీ నాయకులు చేస్తున్న నిరాహారదీక్షలు మంగళవారం నాటికి 65వ రోజుకు చేరాయి.

సింహాచల గ్రామదేవత

# పైడిమాంబ పండగ వాయిదా

సింహాచలం : గ్రామదేవత శ్రీ పైడితల్లమ్మ పండగ మొదట పండగ చాటింపు ప్రకారం జున్ 5 న జరగవలిసి ఉండగా అమ్మవారి పూజారి వంశీయులైన లండ కుటుంబంలో ఒక మహిళ చనిపోవడంతో ఆ కుటుంబంలో అసౌచం కారణంగా పండగ జరుపుట సాధ్యం కాదు గనక పండగను ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్టు అమ్మవారి పూజారి వంశీయులు లండ వెంకట రమణ తెలిపారు త్వరోలోనే అందరితో చెర్చించి పండగ తేదీ ప్రజలకు తెలియపరుస్తాము అని అన్నారు.

# నవజీవన్ ఆశ్రమంలో వితంతువులకు చీరలు పంపిణీ


భీమునిపట్నం : స్థానిక కృష్ణాకాలనీ లో వున్న నవజీవన్ ఆశ్రమంలో తగరపువలస కు చెందిన దుర్గా చంద్రరావు వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు వాయునందన గుప్తా ఇద్దరు వితంతువులకు ఒకనెల నిత్యవసర సరుకులు, చీరలు పంపిణి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ ఆశ్రమం వార్డెన్ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.






# జూన్ 10న జర్నలిస్టుల పిల్లలకు ఉపకార వేతనాలు పంపిణీ

**- 24మంది ప్రతిభావంతులకు మీడియా అవార్డులు - సిబిఎస్‌సి విద్యార్థులు ఉపకారవేతనాల కోసం ధరఖాస్తు చేసుకోవచ్చు**




విశాఖపట్నం : సిబిఎస్‌సీ పదో తరగతిలో ఉత్తీర్ణులైన జర్నలిస్టుల పిల్లలు ఈ నెల 31లోగా మెరిట్ స్కాలర్ షిప్‌ల కోసం ధరఖాస్తు చేసుకోవాలని వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి ఎస్ దుర్గారావులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం వీరు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎల్‌కెజి నుంచి ఇంటర్ రెండో సంవత్సరం వరకు రాష్ట్ర సిలబస్‌తో పాటు సిబిఎస్‌సీ సిలబస్‌లో కూడా మెరిట్ స్కాలర్ షిప్‌లు ఏటా అందచేస్తున్నామన్నారు. తక్షణమే పూర్తి చేసిన ధరఖాస్తులతో పాటు మార్కుల జాబితాను జత చేసి డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్ కార్యాలయం పనివేళల్లో అందచేయవచ్చునన్నారు. ప్రతి తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతులు, పురస్కారాలను అతిధుల చేతుల మీదుగా జూన్ 10న వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో అందచేస్తామన్నారు.

ఇప్పటికే రాష్ట్ర సిలబస్‌కు సంబంధించి ఎల్‌కెజి నుంచి ఇంటర్ వరకు సుమారు 70 దరఖాస్తులు అందాయన్నారు. సిబిఎస్‌సి పదో తరగతి ఫలితాలు మంగళవారం విడుదల అయినందున దరఖాస్తు చేసుకోవడానికి మూడు రోజులు అవకాశం కల్పిస్తున్నామన్నారు. జూన్ 10న వివిధ కేటగిరిల క్రింద అత్యుత్తమ సేవలు అందించినందుకు సుమారు 24 మంది జర్నలిస్టులకు మీడియా అవార్డులు అతిధుల చేతుల మీదుగా ప్రధానం చేస్తామన్నారు. వీరికి నగదు బహుమతులతో పాటు అవార్డులు ప్రధానం చేస్తామన్నారు. ఇతర వివరాలకు స్కాలర్ షిప్ కమిటీ చైర్మన్ గంట్ల శ్రీనుబాబును ఫోన్ నెంబర్ 8008004763 సంప్రదించగలరు. కార్యక్రమంలో వీజేఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజ్ పట్నాయక్ ఇతర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## రైతు బంధుతో రైతన్నకు భరోసా

రైతుబంధు పథకంతో పెట్టుబడి సాయాన్ని అందించి రైతు కుటుంబాల్లో దసరా, సంక్రాంతి సంబురాలు తెచ్చిన ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. రైతులందరికీ బీమా సౌకర్యం కల్పించి భవిష్యత్తుపై మరింత భరోసా కల్పించటానికి సంకల్పించింది. ఇది రైతాంగానికి భరోసా ఇచ్చే మరో విప్లవాత్మక నిర్ణయం. ఈ పథకంతో రాష్ట్రంలోని సుమారు 43లక్షల మంది రైతుల కు ఐదు లక్షల బీమా అందనున్నది. దీనికిగాను ప్రభుత్వమే ప్రతి రైతుకూ 2,271 రూపాయల ప్రీమియంను ఎల్ఐసీకి చెల్లిస్తుంది. పద్దెనిమిది నుంచి అరువై ఏండ్ల లోపు వయస్సున్న రైతులందరికీ ఈ బీమా పథకం వర్తించనున్నది. దీనికిగాను ఆధార్‌కార్డుమీద ఉన్న పుట్టిన తేదీ ప్రామాణికంగా తీసుకుని నిబంధన వర్తించేలా ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కో ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని క్లస్టర్ల వారీగా రైతుల పేరిట ప్రీమియం చెల్లించి రైతుల జాబితాను ఎల్ఐసీకి అందిస్తారు. వీటి ఆధారంగా ఎల్ఐసీ బీమా సర్టిఫికేట్లను ముద్రించి ఆగస్టు 15న రైతులకు అందజేయటానికి సకల సన్నాహాలు యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు. దీనికోసం వచ్చే నెల జూన్ రెండో తేదీనుంచి వ్యవసాయధికారులు రైతుల నుంచి నామినీ పత్రాలను సేకరించనున్నారు. ఏ కారణం చేతనైనా, రైతు మరణించిన పదిరోజుల్లోగానే రైతు మరణధ్రువీకరణ పత్రం ఉంటే చాలు ఐదు లక్షల రూపాయలు రైతు నామినీకి అందజేస్తారు. ఈ బీమా చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్‌లోనే ప్రీమియం కోసం అవసరమైన నిధులను కేటాయించి రైతు సంక్షేమం పట్ల రాష్ట్రప్రభుత్వానికున్న నిబద్ధతను చెప్పకనే చెబుతున్నది. రైతు సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, రూపొందించిన పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్న విషయం విదితమే. అయితే పథకాలు ప్రకటించటం వేరు వాటి అమలు నూటికి నూరు శాతం జరిగేట్లు చర్యలు తీసుకోవటం వేరు. పథకాల లక్ష్యం నెరవేరాలంటే సామాజిక సమూహాల కచ్చితమైన గణన అత్యావశ్యకం. దానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎంతో ఉపయోగపడుతున్నది. ఒక రకంగా చెప్పాలంటే సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తెలంగాణ జనజీవన ముఖచిత్రం అవగతమైంది. దీని ఆధారంగానే కులవృత్తుల వికాసాభివృద్ధికీ, సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేట్లు చూడటం సులువవుతున్నది. మరోవైపు అన్నింటికి తలమానికంగా చెప్పు కోవాల్సిన రైతుబంధు పథకం అమలు తీరును చూసి దేశమే ఆశ్చర్యపోతున్నది. ఎందుకంటే పెట్టుబడి సాయంగా రైతులందరికీ ఎకరాకు నాలుగు వేల రూపాయల పెట్టుబడిని ఎలా ఇస్తారు, పెద్ద నోట్ల రద్దు తర్వాత ఏర్పడిన నోట్ల కొరత కష్టకాలంలో దీని అమలుపై అందరికీ అనేక అనుమానాలు, భయాలు ఉండేవి. కానీ రాష్ట్ర ప్రభుత్వం మనసు ఉంటే మార్గం ఉంటుందని, దాన్ని నిజం చేసి చూపించింది. రైతుబంధు పథకానికి అవసరమైన డబ్బును బ్యాంకుల్లో జమ చేసి చెక్కులు, పాస్ పుస్తకాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా చర్యలు తీసుకున్నది. దీంతో ఇప్పటికే 40లక్షల పట్టాదారు పాసుపుస్తకాలు, 44లక్షల చెక్కులు పంపిణీ అయ్యాయి. తెలంగాణ రైతు లోకం 2,500 కోట్ల రూపాయల నగదు తీసుకున్నారు. ఇంకా 18 లక్షల చెక్కులు వ్యవసాయాధికారుల వద్ద ఉన్నాయి. రైతుబంధు పథకం అమలు తీరును అమెరికాలోని మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని జే-పాల్ పరిశోధనా సంస్థకూడా అద్భుతంగా ఉన్నదని ప్రశంసించటం గమనార్హం. రైతు అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా గతంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్రంలోని ప్రభుత్వాలు చెప్పుకున్నాయి. రైతు ప్రధానిగా చెప్పు కున్న చరణ్‌సింగ్ హయాంలోనూ చిన్నపాటి కంటితుడుపు చర్యలతోనే సరిపుచ్చారు. ఎరువులపై కొద్దిపాటి సబ్సిడీ ఇచ్చి చాలుపొమ్మన్నారు. వెనుకబడిన సామాజికవర్గాల అభ్యున్నతికి ఇందిరాగాంధీ హయాంలో పెద్దపీట వేశారని చెప్పుకున్నా పైపై ప్రచార పటాటోపాలే తప్ప మౌలిక మార్పుకు దోహదపడిన పథకాలేవీ ఆచరణలోకి రాలేదు. ఇంటికో బర్రె అనీ, పేదలందరికీ ఇండ్లనీ చెప్పి నివాసయోగ్యం కాని పిట్టగూళ్లు కట్టి చేతులు దులుపుకున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం రూపకల్పన చేసిన పథకా లు, తీసుకుంటున్న చర్యలు అన్ని వర్గాల అభ్యున్నతికి పునాదులు వేస్తున్నాయి, ఆత్మగౌరవాన్ని నిలుపుతున్నాయి. దీనికి పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను తార్కాణంగా చెప్పుకోవచ్చు. కులవృత్తుల అభివృద్ధికి చేపట్టిన వినూత్న పథకాలు సమూల మార్పును తీసుకొస్తున్నాయి.

## బిహార్‌కు ప్రత్యేక హోదా కావాలి : నితీశ్ కుమార్

పాట్నా : బిహార్‌కు ప్రత్యేక కేటగిరీ హోదా ఇవ్వాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మళ్ళీ డిమాండ్ చేశారు. 15వ ఆర్థిక సంఘానికి ఆయన రాసిన లేఖలో తన డిమాండ్‌ను పునరుద్ఘాటించారు. ప్రత్యేక కేటగిరీ హోదా ఇస్తే కేంద్ర ప్రభుత్వ పథకాల్లో రాష్ట్రాలు పెట్టవలసిన వాటా తగ్గుతుందని, బాహ్య వనరుల లభ్యత మెరుగవుతుందని, పన్నుల తగ్గింపు, రాయితీల వల్ల ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సహకరంగా ఉంటుందని పేర్కొన్నారు. వీటన్నిటి వల్ల ఉద్యోగాల సృష్టి పుంజుకుంటుందని, జీవన ప్రమాణాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

బిహార్ ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో సమానంగా వెనుకబడిన రాష్ట్రాలు ఎదగాలంటే ప్రత్యేక కేటగిరీ హోదా ఇవ్వాలని కోరారు. బిహార్ అభివృద్ధి చారిత్రకంగా కుంటుబడిందని, దీనికి కారణాలు సాంఘిక, ఆర్థిక, లోపభూయిష్ట విధానాలని పేర్కొన్నారు.

## ఈవీఎంలు మొరాయించడం వెనుక బీజేపీ వ్యూహం: అఖిలేష్



లక్నో: కైరానా, నూర్‌పూర్ ఉప ఎన్నికల్లో ఈవీఎంలు, వీవీపాట్‌లు సరిగా పనిచేయకపోవడంపై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మరోసారి తనగళం విప్పారు. బీజేపీపై మండిపడ్డారు. దేశంలో జరిగే భవిష్యత్ ఎన్నికల్లోనైనా పేపర్ బ్యాలెట్లు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. లక్నోలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో అఖిలేష్ మాట్లాడుతూ, మహాకూటమి అభ్యర్థులకు గట్టి పట్టున్న ప్రాంతాల్లోనే ఈవీఎం, వీవీపాట్‌లో ఎందుకు సరిగా పనిచేయ లేదన్న దానిపై విచారణ జరపాలన్నారు. 'ఇవాళ ఈవీఎంలు, వీవీపాట్‌లపై జనం నమ్మకం కోల్పోయారు. ఇంకెంతమాత్రం వాటిని ప్రజలు విశ్వసించాలనుకోవడం లేదు. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలు కూడా బ్యాలెట్ పేపర్లను వాడుతుంటే మనం బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు ఎందుకు జరపలేం?' ప్రశ్నించారు. 'ఘట్‌బంధన్' అభ్యర్థులు బలంగా ఉన్నచోటే ఈవీఎంలు పనిచేయలేదంటూ దీని వెనుక ఏదో వ్యూహం ఉండి ఉండాలని, కూటమి అభ్యర్థులకు పట్టున్న ప్రాంతాల్లో లాఠీచార్జీ జరపడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. అన్నీ పార్టీలు ఈసీ వద్దకు ఫిర్యాదుకు వెళ్లే, తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకే బీజేపీ కూడా ఈసీ ఫిర్యాదుకు వెళ్లిందన్నారు.


ఇప్పుడైనా వారు ఈవీఎంలు సరిగా పనిచేయడం లేదనే విషయాన్ని ఒప్పుకోవాలన్నారు. ఈసీకి బీజేపీ చెప్పిన కారణాలు నవ్వు పుట్టిస్తున్నాయనీ, తద్వారా తమకు వ్యతిరేకంగా ఓటు వేయకుండా ప్రజలను నిలువరించాలన్న బీజేపీ వ్యూహం బయటపడిందని అఖిలేష్ అన్నారు.

## కుర్రాళ్లు కుమ్మేశారు సత్తా చాటిన యువ ఆటగాళ్లు

ముంబయి: ఐపీఎల్ అంటేనే స్టార్ ఆటగాళ్ల మెరుపులు.. అందరి దృష్టి కోట్లు పెట్టి కొనుక్కున్న విదేశీ ఆటగాళ్ల మీదే ఉంటుంది. ఫ్రాంఛైజీలు సైతం భారీ హిట్టింగ్ సామర్థ్యం ఉన్న ఆటగాళ్లనే వేలంలో కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపాయి. అయితే వేలంలో జాక్‌పాట్ కొట్టిన ఆటగాళ్లు మైదానంలోకి వచ్చేసరికి బోల్తా పడ్డారు. కనీస ప్రదర్శన సైతం చేయలేక నానా తంటాలు పడ్డారు. మరోవైపు ఎలాంటి అంచనాల్లేకుండా బరిలోకి దిగిన భారత యువ ఆటగాళ్లు మాత్రం అదరగొట్టేశారు. మామూలుగా అయితే ప్రతి సీజన్‌లోనూ ఒకరిద్దరు కొత్త దేశవాళీ ఆటగాళ్లు సత్తా చాటడం సర్వసాధారణం. కానీ ఈ సీజనులో మాత్రం సీన్ మొత్తం రివర్స్ అయిపోయింది. విదేశీ ఆటగాళ్ల కన్నా భారత కుర్రాళ్ల జోరు బీభత్సంగా సాగింది. మరి మైదానంలో వారి హవా ఎలా సాగిందో ఓ లుక్కేద్దాం..

పంత్ బాదేశాడు.. ఈ ఐపీఎల్ ద్వారా టీంఇండియాకు దొరికిన వికెట్‌కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంతే. ఈ దిల్లీ డేర్‌డెవిల్ సీజను మొత్తం తనదైన శైలిలో రెచ్చిపోయి ఆడాడు. మైదానం నలుమూలలా బౌండరీలు, భారీ సిక్సర్లతో చిన్నపాటి సునామీ సృష్టించాడు. ముందుగా ముంబయిపై 29 బంతుల్లోనే 69 పరుగులు, బెంగళూరుపై 85 పరుగులు చేసిన రిషబ్.. చివర్లో సన్‌రైజర్స్‌పై ఏకంగా శతకంతో చితకొట్టేశాడు. ఈ మ్యాచ్‌లో 63బంతులు ఆడిన ఇతను15బౌండరీలు, 7సిక్సర్లతో మొత్తం 128పరుగులు సాధించి మొత్తంగా ఐపీఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత ఆటగాడిగా నిలిచాడు. మొత్తం 14మ్యాచ్‌లాడి 5అర్ధశతకాలు, ఒక శతకంతో 684పరుగులు సాధించి అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. జట్టును ప్లేఆఫ్‌కు చేర్చలేకపోయినా.. దూకుడైన ఆటతో సీజను ఆద్యంతం ఆకట్టుకున్నాడు. ఇక వికెట్‌కీపర్‌గానూ తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు.

శ్రేయస్కరమైన బ్యాటింగ్ .. బ్యాట్‌తో రెచ్చిపోయిన మరో యువ కెరటం శ్రేయస్ అయ్యర్. గంభీర్ అనూహ్య నిర్ణయంతో దిల్లీ సారథ్య బాధ్యతలు చేపట్టిన అయ్యర్ అటు కెప్టెన్‌గానూ రాణించాడు. ఆటకు కెప్టెన్సీ భారం కాదంటూ ప్రతి మ్యాచ్‌లోనూ దూకుడుగా ఆడుతూ జట్టును గెలిపించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఆడిన 14మ్యాచ్‌లలో 4 అర్ధశతకాలతో మొత్తం 411పరుగులు సాధించాడు. పరుగుల పృథ్వీ షా.. అతని బ్యాటింగ్ శైలిని చూస్తే మైదానంలో సచిన్ వచ్చి ఆడుతున్నాడా అన్నంత రీతిలో ఆకట్టుకొని క్రికెట్ మాజీలందరీ చేత ఔరా! అనిపించుకున్నాడు పృథ్వీ షా. అండర్-19 జట్టుకు సారథ్య బాధ్యతలు వహించి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న పృథ్వీషాను వేలంలో దిల్లీ ఫ్రాంఛైజీ కొనుగోలు చేసింది.




## కవి సమయం

### 'మనసు విరిగితే అంతే!'

శరీరానికి గాయాలైతే మానిపోతాయి. మనస్సుకు గాయమైతే మానదు. కఠినమైన మాటలు మాట్లాడితే మనస్సు గాయపడుతుంది. మనస్సు అత్యంత సున్నితమైనది. ఏ సందర్భంలోనూ ఎవ్వరి మనస్సునూ నొప్పించకుండా మసలుకోవాలి. మనసు విరిగితే కష్టం. నేడు జనులలో మానసిక సమస్యలు ఎక్కువైయ్యాయి. తమను ఎవరూ పట్టించుకోవడం లేదనో, తన మాటను ఎవరూ వినడం లేదనో ఇలా అనేక కారణాలతో మనుషులు దూరమవుతున్నారు. ఆర్థికపరమైన విషయాలలో భార్య, ఇతరులు మాట్లాడే మాటల వలన కూడా చాలామంది మనస్సు వికలమై కృంగిపోతున్నారు. మనసు అనేది లోహం కాదు. అది విరిగితే మళ్ళీ అతుకలేం. మానవ సంబంధాలు బాగా పలుచబడుతున్న ఈ రోజుల్లో ఆత్మీయులు దొరకడమే అరుదు. అలా లభించినవారి మనస్సును బాధపెట్టకుండా జాగ్రత్తగా మసలుకోవాలి. లేకపోతే ఈ లోకంలో ఏకాకిగా మారవలసి వస్తుంది. ఒంటరితనం వలన మానసిక సమస్యలు తలెత్తి జీవితాన్ని ఛిద్రం చేస్తాయి. ఎదుటివారి మనస్సును గాయపరచడం తప్పు అంటూ ఒక శతకకవి ఇలా వ్రాశాడు.

'ఇనుము విరిగెనేను యిరుమారు ముమ్మారు
కాచి యతకవచ్చు క్రమముగాను
మనసు విరిగెనేని మరియంట నేర్చునా
విశ్వదాభిరామ వినురవేమ'

...కవితా రచన
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ ; తిథి:బహుళ పాఢ్యమి; రా.8.06; జ్యేష్ఠ రా.2.17; ఉ.వ.6.26ల 8.09.

బుధవారం 30-05-2018

a **మేషం** : వ్యాపారభివృద్ధికి చేపట్టిన పథకాలు, ప్రణాళికలు మెరుగైన ఫలితాల నిస్తాయి.ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్థత్వం అర్థం చేసుకోవడం కష్టమవు తుంది. ఉద్యోగ విరమణ చేసిన వారికి రావలసిన ప్రతిఫలాలు అందు తాయి. సమావేశానికి ఏర్పాట్లు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. పొదుపు ఆవశ్య కతను గుర్తిస్తారు. b **వృషభం** : ఉద్యోగస్తులు సమర్థంగా పని చేసి అధి కారులను మెప్పిస్తారు. వృధా ఖర్చులు తగ్గించుకోవాలన్న మీ యత్నం ఫలించదు. స్త్రీలకు పుట్టింటి వారి ఆదరణ, ఆకస్మిక ధనప్రాప్తి వంటి శుభ సంకేతాలున్నాయి. యాధృ చ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. ప్రయాణాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి.c **మిథునం** : కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులు తప్పవు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో విజయం సాధిస్తారు. పత్రికా, వార్తా సంస్థల్లోని వారికి ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. మీ సంతానం పై చదువుల కోసం బాగా శ్రమిస్తారు. ఉపాధ్యాయులకు మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. d **కర్కాటకం** : తలపెట్టిన పనుల్లో స్వల్ప ఆటం కాలెదు రవుతాయి. ఆపద సమయంలో బంధు మిత్రులు అండగా నిలుస్తారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. విద్యార్థులకు హడావుడి, క్వారీ కాంట్రాక్టర్లకు ఊహించని ఆటంకా లెదురవుతాయి. మీ బ్యాంకు పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. e **సింహం** : స్వర్ణకారులు, బంగారు వ్యాపారులకు పనివారలతో చికా కులు తప్పవు. ఇతరులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేయడం మంచిది కాదు. సంఘంలో మీ మాటకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. ఇసుక, క్వారీ కాంట్రా క్టర్లకు ఊహించని ఆటంకాలెదురవుతాయి. బ్యాంకు వ్యవహారాలలో చికాకులు తప్పవు. f **కన్య** : కార్యసాధనలో అనుకున్నది సాధించి మీ సమర్థతను నిరూపించుకుం టారు. విద్యార్థులకు కోరుకున్న కోర్సులలో ప్రవేశం లభిస్తుంది. ఎంతో కొంత పొదుపు చేయాలన్న మీ ఆలోచన ఫలిస్తుంది. మీ ఉన్నతిని చాటుకోవాలనే ఉద్దేశ్యంతో ధనం విరివిగా వ్యవయం చేస్తారు. డాక్టర్లు శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేస్తారు. g **తుల** : రాబడికి మించిన ఖర్చులుంటాయి. కపటం లేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. రైతులు వ్యవసాయ రుణాల విత్తనాల కోసం ఆందోళన చెందుతారు. నిర్మాణ పనులు, గృహ మరమ్మతులలో పెరిగిన వ్యయం ఆందోళన కలిగిస్తుంది. రవాణా రంగాల వారికి చికాకులు తప్పవు.h **వృశ్చికం** : స్పెక్యులేషన్ రంగాల వారి అంచనాలు నిరుత్సాహ పరుస్తాయి. కొన్ని సందర్భములందు ధన నష్టము సంభవించును. స్త్రీలకు అర్జన, విలాస వస్తువుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వ్యాపా రాభివృద్ధికి చేపట్టిన ప్రణాళికలు, పథకాలు మున్ముందు మంచి ఫలితాలనిస్తాయి. మీ శక్తి సామర్థ్యాలు ఎదుటివారు గుర్తిస్తారు.i **ధనుస్సు** : కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగా దాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఆరోగ్యంలో తగు జాగ్రత్తలు అవసరం. మీ వాహనం ఇతరులకివ్వడం మంచిది కాదని గమ నించండి. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలను ఫలిస్తాయి. వాయిదా పడిన మొక్కుబడులు తీర్చుకుంటారు. ప్రయాణాల లక్ష్యం నెరవేరుతుంది.j **మకరం** : ఉద్యోగస్తుల దైనందిన కార్యక్రమాల్లో మార్పులుండవు. వృత్తులు చిరు వ్యాపారులకు అన్ని విధాలా కలిసి రాగలదు. ఇంట మీ మాటకు వ్యతిరేకత ఎదురవుతుంది. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. ప్రము ఖులను కలుసుకుంటారు. ఉపాధ్యా యులకు యాజమాన్యం ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి.k **కుంభం** : ప్రయాణాల వలన అధిక ధన వ్యయ మవుతుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. వాహనములను కొనుగోలు చేస్తారు. నూతన వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించండి. భార్యా భర్తల మధ్య అన్యోన్యత లోపి స్తుంది. బంధువుల నుంచి ఒత్తిడి మొహమ్మాటాలు ఎదుర్కొంటారు.L **మీనం** : వాణిజ్య ఒప్పందములకు అనువైన కాలం. పట్టుదలతో శ్రమించి అనుకున్న పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి రావలసిన బెనిఫిట్స్ అందు తాయి. విద్యార్థులకు టెక్నికల్, కంప్యూటర్ సెన్స్‌లో ప్రవేశం లభిస్తుంది. వృత్తుల వారికి ఎంత శ్రమించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది.

# లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!



## సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోదై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంత్తాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజా స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణుచిత్తుడు బాధపడుతుంటే.. రంగనాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజా తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. ంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది.

దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజా రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను Minimum 7 days క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# చంద్రన్న పెళ్లి కానుకపై విస్తృతమైన ప్రచారం

**- జిల్లాలో 920 మంది ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు**

**- జిల్లా కలెక్టర్ డా.హరిజవహర్‌లాల్**





విజయనగరం : చంద్రన్న పెళ్లి కానుక పథకం కింద అర్హులైన వారందరికీ పథకం చేరేలా విస్తృతమైన ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరి జవహర్‌లాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చంద్రన్న పెళ్లికానుకపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చంద్రన్న పెళ్లి కానుకకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, వికలాంగులు, కార్మిక శాఖలో సభ్యత్వం కలిగివున్న ఓసి వారు కూడా అర్హులేనని తెలిపారు. జిల్లాలో 920 మంది ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. 654 మంది సర్టిఫికేట్లను అప్‌లోడ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో చంద్రన్న పెళ్లి కానుకపై విస్తృతమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. చంద్రన్న పెళ్లి కానుక మంజూరుకు అవసరమైన సర్టిఫికేట్లను తహశీల్దార్లు వెంటనే జారీ చెయ్యాలన్నారు. జిల్లాలో 258 దరఖాస్తులు ఫీల్డు వెరిఫికేషన్ చెయ్యవలసి వుందని వాటిని జూన్ 6వ తేదీలోగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు. 225 దరఖాస్తులకు మీ సేవలో సర్టిఫికేట్లు జారీ చేయవలసివుందని వీటిని త్వరగా అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.

చంద్రన్న పెళ్లి కానుక కింద తెల్ల రేషన్‌కార్డు కలిగివున్న ఎస్సీ, ఎస్టీలకు రూ.75 వేలు, బిసి, మైనారిటీలకు 50 వేలు, వికలాంగులకు రూ.లక్ష అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పథకం పొందటకు పెళ్లి సమయానికి పెళ్లి కుమారునికి 21 సంవత్సరాలు, పెళ్లి కుమార్తెకు 18 సంవత్సరాలు వయస్సు నిండివుండాలని, మొదటి వివాహానికి మరియు భర్త చనిపోయిన భార్యకు రెండవ వివాహానికి అర్హులేనన్నారు. ప్రజా సాధికారిత సర్వేలో నమోదై ఇకెవైసిలో నమోదు చేయించుకోవాలన్నారు. రాష్ట్రంలో పుట్టి వివాహం చేసుకున్న వారికి మాత్రమే ఈ ప థకం వర్తిస్తుందన్నారు. ఈ ప థకానికి మండల సమాఖ్య, మెప్మా కార్యాలయాల్లోను, మీసేవలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వివాహానికి 15 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి పెళ్లి కుమార్తె బ్యాంకు అకౌంట్, ఆధార్‌కార్డు, కమ్యూనిటి, నేటివిటి, పుట్టిన తేదీ, తెల్ల రేషన్‌కార్డు, వికలాంగుల వికలాంగత్వం సర్టిఫికేట్, కార్మిక శాఖలో సభ్యత్వం గలవారు ఐడికార్డు సమర్పించాలని తెలిపారు.

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో పొందిపర్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి చంద్రన్న పెళ్లికానుక మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం సక్రమంగా అమలు చెయ్యడానికి దరఖాస్తులను పరిశీలించేందుకు 99 మంది కల్యాణమిత్రలను, 923 విఓఎలను నియమించడం జరిగిందన్నారు. వీరికి జిల్లాస్థాయిలో నాలుగు రోజులుపాటు టేబ్, యాప్‌లపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.సునీల్ రాజ్‌కుమార్, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కె.సుబ్బారావు, మెప్మా పిడి ఎం.లక్ష్మనాయుడు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఖుస్బుకొఠారి, జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- చిత్ర లేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు
- పర్యావరణం ఇంజనీరు సుదర్శనం

విజయనగరం : కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతాయ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు పర్యావరణ ఇంజనీర్ టి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు జూన్ 1వ తేదీన స్థానిక రంజనీ థియేటర్ దగ్గరనున్న జిల్లా గ్రంధాలయ సంస్థలో జరగనున్నాయన్నారు. యునెప్ ప్రకటన మేరకు ఈ ఏడాది ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమికొట్టండి అనే అంశంపై పోటీలు నిర్వహించబడతాయన్నారు. జూన్1వ తేదీన ఉదయం 11 నుండి 12.30 గంటల వరకు జరగనున్న చిత్రలేఖనం పోటీలలో జూనియర్ విభాగంలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు, సీనియర్ విభాగంలో 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. ఈ పోటీలో పాల్గొనబోయే వారు చిత్రలేఖనానికి కావలసిన అన్ని వస్తువులను తీసుకురావాలని, కేవలం చార్టు పేపరు మాత్రమే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అదేరోజు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించ నున్న వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో జూనియర్ విభా గంలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు, సీనియర్ విభాగంలో 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. పోటీలలు విజేతలైన వారికి జూన్5న జరగబోవు ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామన్నారు. ఈ పోటీలకు సంబంధించిన వివరాల కోసం 08922-227370, 9177303293, 9177303258 ఫోన్ నెంబర్ల ద్వారాగాని, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయాన్ని గాని సంప్రదించవచ్చన్నారు.

## ఖైనీ, గుట్కాలు స్వాధీనం

బొబ్బిలి: పట్టణంలో ఓంకిర్ థియేటర్ , సిబిఎం స్కూల్ జంక్షన్ వద్ద ఖైనీ, గుట్కాలు విక్రయిస్తున్న వ్యాపారులపై పోలీసుదాడి చేసి సరుకును సీజ్ చేశారు. స్పెషల్ బ్రాంచ్ హెచ్‌సీ శ్రీనివాసరావు, సిఐ సెల్ సిబ్బది మన్మధరావు మూట్టాడుతూ పూసరల వెంకటరాజు ఇంటిలో 140 ప్యాకెట్లు, కోరాడ జనార్ధనరావు , నంబూరు వెంకట రమణ నుంచి 400 ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే సీతానగరం మండలం చినభోగిలో కూడా మూడు దుకాణా లపై దాడి చేసి సరుకును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేశారు.

## విజయనగరం పురపాలక సంఘ కమిషనర్‌గా టి.వేణుగోపాల్

విజయనగరం: విజయనగరం పురపాలక సంఘ కమిషనర్‌గా టి.వేణుగోపాల్‌ను నియమిస్తూ మున్సిపల్ పరిపాలనా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రేటర్ విశాఖలో అడ్మినిస్ట్రేషన్ అర్బన్ విభాగంలో తహసిల్దార్‌గా పనిచేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడికి వస్తున్నారు. ఇక్కడ కమిషనర్‌గా ఒకరోజు పనిచేసిన సంపత్‌కుమార్ ఆ తర్వాత దీర్ఘకాలిక శెలవుపై వెళ్ళారు. ఇప్పుడు మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్‌గా ఆయన్ని బదిలీ చేశారు. వేణుగోపాల్ బుధవారం బాధ్యతలు తీసుకోనున్నారు.

## ఆంధ్రాకు ప్రత్యేక హోదా సాధిస్తాం

### బీజేపీ రాష్ట్రనాయకులు పాకలపాటి

విజయనగరం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా వస్తుందని, దాన్ని సాధించి తీరుతామని బిజెపి రాష్ట్రనాయకులు పాకలపాటి సన్యాసి రాజు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక బిజెపి జిల్లా కార్యలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రులు బయపడాల్సిన అవసరం లేదని, బిజెపి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇస్తుందని, విభజన హామీలు అన్నీ అమలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. బిజెపి దయా దాక్షిణ్యాలతో 2014లో అధికారానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు బిజెపిపైనే అవాకులు, చవాకులు పేలుతుందని అన్నారు. బిజెపి ఆంధ్రప్రదేశ్‌కు, ప్రజలకు ద్రోహం చేసిందని ఆరోపిస్తోందని, ఆంధ్రులకు ద్రోహం చేసింది తెలుగుదేశమేనని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై నమ్మకంతో పోలవరం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే, వాటిని పక్కదోవపట్టించి, లెక్కలు చెప్పక నమ్మకద్రోహం చేసింది తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రప్రభుత్వం గృహనిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే ఎన్టీఆర్ గృహనిర్మాణం పేరిట పబ్లిసిటీ చేసుకుం టుందని ఆరోపించారు.

తిరుమల శ్రీ వేంకటేశ్వరుని ఆభరణాల విషయంపై చంద్రబాబునాయుడు అనవసర రాద్ధాంతం చేస్తు న్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. బిజెపి నిధులు... టిడిపివి సోకులు అన్నట్టు ఈ ప్రభుత్వ పనితీరువుందని, వీటిన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని, రానున్న సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తగిన గుణపాఠం చెబు తారని తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం పైన అనవసర ఆరోపణలు చేస్తూ, రాష్ట్ర ప్రజలను రెచ్చగొడు తున్నారని, ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకోవాలని కోరారు. సమావేశం బిజెపినాయకులు బవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, ముద్దాడ మధు, పి. అశోక్, ఎస్. అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రఘు విద్యా సంస్థలకు అటానమస్ హోదా

**- నాక్ ఏ గ్రేడ్, ఎన్‌బిఏ గుర్తింపు : ఛైర్మన్ కలిదిండి రఘు**




విజయనగరం: రఘు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆర్ఐటి)కి స్వయం ప్రతిపత్తి హోదాను యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజీసీ) మంజూరు చేసిందని రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు అన్నారు. మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం రఘు ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా లభించిందన్నారు. నేడు ఆర్ఐటికి అటానమస్ లభించడంతో రఘు విద్యా సంస్థల్లో నిర్వహిస్తున్న రెండు ఇంజనీరింగ్ కళాశాలలు అటానమస్ హోదా సాధించా యన్నారు.

కళాశాలల్లో అందిస్తున్న కోర్సులు, సదు పాయాలు, మౌళిక వసతులు, బోధన, బోధనేతర సిబ్బంది వంటి అనేక అంశాలను ప్రత్యక్షంగా పరిశిలించిన అనంతరం యూజీసీ అటానమస్ హోదాను అందించడం జరిగిందన్నారు. ఈ మేరు పటిష్ట బోధన, ప్రశ్నాపత్రాల రూపకల్పన, పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, ఫలితాల విడుదల వంటి అంశాలలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 434 మంది బోధన సిబ్బంది, 335 బోధనేతర సిబ్బంది, 50 ఎకరాల సువిశాల ప్రాంగణం, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా మైదానాలు వంటి కలిగి ఉన్నాదని తెలిపారు.

ద వీక్ మ్యాగ్జయిన్ 2018 సంవత్సరానికి గాను నిర్వహించిన సర్వేలో దేశంలోని అత్యుత్తమ ఇంజనీరింగ్ కళాశాల్లో 92వ స్థానంలో నిలిచిందని ., ప్రత్యక్ష శిక్షణ, ఉపాధి కల్పన లక్ష్యంగా పనిచేస్తుస్తూ...భవిష్యత్తులో మెరుగై ప్రమాణాలను నిలుపుకుంటూ అంతర్జాతీయ ప్రమాణాలకు తగినట్టుగా ఎలక్ట్రోలాంజ్, ఇన్వెన్షన్ స్టూడియో, కోడింగ్ లాంజ్ వంటి ప్రయోగశాలలు ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా ఉన్నాయని తెలియజేశారు.450కి పైగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలను వివిధ ఐటి, ఐటి ఆధారిత, కోర్ సంస్థలలో పొందడం జరిగిందని, డాక్టరేట్ కలిగినవారు 60కిపైగా అధ్యాపకులున్నారని తెలిపారు. విద్యార్థిరికీ బుయే భారత్ అండర్ 19 క్రికెట్ పోటీలకు కెప్టెన్‌గా చేసి ఏషియా చాంపియన్ షిప్‌లో ప్రాతినిధ్యం వహించి ట్రోఫీని సాధించడంలో కీలక భూమిక పోషించడం జరిగిందని, మరో విద్యార్థి ఆంధ్రరాష్ట్రం తరపున క్రికెట్‌లో రంజీలో పాల్గొనడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రఘు విద్యా సంస్థల డైరెక్టర్ రాహుల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాలో పలువురు చేరిక



విజయనగరం : జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేవిధంగా కార్యకర్తలంతా కృషి చేయాలని కోలగట్ల పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం పట్టణానికి చెందిన కణపాక 29వ వార్డుకు చెందిన బొద్దూరు లక్ష్మణరావు ఆధ్వర్యంలో 40 మంది టిడిపి కార్యకర్తలు ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర వైఎస్సార్‌సిపి కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి సమక్షంలో పార్టీలో చేరగా వీరికి పార్టీ కండువాల కప్పి సాధారణంగా ఆహ్వానించారు.

కార్యకర్తలకు ఎటువంటి అవసరం వచ్చిన పూర్తి సహాయ సహకారం అందజేస్తామన్నారు.

పార్టీలో చేరిన వారిలో కిలారిసత్యం, తాళ్లపూడి శ్రీను, చెల్లూరు చిట్టిబాబు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు ఆశపు వేణు, మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, కౌన్సిలర్లు రాం పండు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంగంరెడ్డి బంగారు నాయుడు, పార్టీ నాయకులు బొద్దాన అప్పారావు, గుడిశ ఈశ్వర్ కౌషిక్, రెడ్డి గురుమూర్తి, బాల బ్రహ్మారెడ్డి, నరేష్, మహంతి అప్పన్న, తాడ్డి ఆది, పతివాడ నారాయణరావు, తమనారు గణపతి, పతివాడ ప్రవీణ్, కె.తౌడు తదితరులు పాల్గొన్నారు.

## 18న తహశీల్ధార్‌ల కార్యాలయాల వద్ద ధర్నాలు

**సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ**





మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

నర్సీపట్నం : అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రుణాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 18వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తహశీల్దార్ కార్యాలయాల వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నాలు చేయనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. మంగళవారం నర్సీపట్నం సిపిఐ శాఖా కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ జూన్ 18న అన్ని తహశీల్దార్ కార్యాలయాల వద్ద చేపడుతున్న ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీల సిఫార్సు చేసిన వారికే అందుతుందన్నారు. అర్హులైన వారికి రాకుండా అనర్హులకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిపై వచ్చే నెల 18న తహశీల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, రూరల్ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, పట్టణ సమితి సభ్యులు ఎం.అప్పలరాజు, చెట్టుపల్లి, అయ్యన్నపాలెం, బలిఘట్టం, బడ్డేపల్లి శాఖా కార్యదర్శులు సోమరాజు, ఎర్రినాయుడు, అచ్చియ్యలు, పి.స్వామి, మహిళా సమాఖ్య నాయకులు సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : స్థానిక గంటా క్యాంపు కార్యాలయంలో భీమిలి డివిజన్ టి.డి.పి.పార్టీ అధ్యక్షులు గంటా.నూకరాజు ఆద్వర్యంలో భీమిలి డివిజన్ టి.డి.పి.పార్టీ ఎస్.సి.సెల్ ప్రధాన కార్యదర్శి జె.మురళి జన్మదిన వేడుకలు పార్టీ కార్యకర్తల సమక్షం లో కేక్ కట్ చేసి అందరకి కేక్ పంపిణి చేశారు అనంతరం పార్టీ కార్యకర్త లందరూ ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ పార్టీలో చురుకైన పాత్ర పోషించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న మురళి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లోపార్టీ ఉపాధ్యక్షులు పి.యోగి, దాసరి వెంకటేష్, కాసరపు నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు, ఎం.సంజీవ్, వి.కోదండ, జీ.పోలిరాజు, కాగుపాటి శంకర్, కె. కామేష్,ె ఽ.ఎస్.ఆర్.కృష్ణారావు, సూర్య నారాయణ మాస్టర్, ఆర్.రమణ తదితరులు పాల్గొన్నారు.




**మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S. 47/2016**

**బిట్వీన్**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిప్ బై ఇట్స్ ఛీఫ్ మేనేజర్,**
**మెయిన్‌బ్రాంచ్, నెహ్రూచౌక్, అనకాపల్లి ...ప్లెయింటిఫ్**

**అండ్**

**సీకు సత్యనారాయణ ...డిఫెండెంట్**

**టు**

**సీకు సత్యనారాయణ, S/o. మల్లయ్య, హిందూ,**
**వయసు 31 సం॥లు, వ్యాపారం, నివాసం-తిమ్మరాజుపేట,**
**అచ్యుతాపురం మండలం, విశాఖజిల్లా.**

పై నెంబరు దావాలో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను అందుకోనందున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **11-06-2018** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు **ఉ.10:30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు దావా తీర్మానించబడును.

**CH.S.S.రామచంద్రరావు,**
**అడ్వకేట్,**
**అనకాపల్లి.**

## దారి మళ్ళింపునకు సహకరించండి

- జివిఎంసి కృషికి తోడ్పడండి
- ట్రాఫిక్, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్

విశాఖపట్నం: విశాఖపట్నం ఎన్ఎడి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతున్నందున విశాఖ పట్టణ వాసులు సహకరించవలసిందిగా, కింద తెలిపిన విధంగా ట్రాఫిక్ మళ్ళింపునకు సహకరించవలసినదిగా ప్రయాణీకులను ట్రాఫిక్, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, విశాఖపట్నం సిటీ వారు ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు. ఎన్ఎడి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండడం వలన ప్రయాణీకులు ఏ రూట్లలో ప్రయాణించాలో అధికారులు తెలియజేస్తునారు.

సిటీ నుండి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణీకులు కాన్వెంట్ జంక్షన్, షీలానగర్ మీదుగా పోర్టుకు చేరుకోవలసిందిగా తెలియజేశారు. అనకాపల్లి వెళ్లే ప్రయాణీకులు కూడా ఈ రోడ్లనే వినియోగించాలని తెలియజేశారు. పెందుర్తి, సబ్బవరం. అరకు వెళ్లి వచ్చే ప్రయాణీకులు అడవివరం, సింహాచలం మీదుగా కొనసాగించాలని తెలిపారు. కలకత్తా, శ్రీకాకుళం వైపు వెళ్లి వచ్చే ప్రయాణీకులు, భారీ వాహనాలు ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా ప్రయాణం కొనసాగించవలసినదిగా తెలియజేయడమైనది. అనకాపల్లి,స్టీల్‌ప్లాంట్ మీంచి వెళ్ళే వాహనములు లంకెలపాలెం నుంచి సబ్బవరం మీదుగా ప్రయాణ ం చేయలని సూచించారు.

పైన తెలిపిన ట్రాఫిక్ సూచనలు గుర్తించి యాజమాన్యాలు వారికి సంబదించిన లారీ డ్రైవర్లకు తగు సూచనలు తెలపాలని కోరడ మైనది. యాక్సిడెంట్లు చేయకుండా రాకపోకలకు తగు సూచనల ప్రకారం చేయవలసినదిగా పోలీసు వారు విజ్ఞప్తి చేస్తున్నారని ట్రాఫిక్, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, విశాఖపట్నం సిటీ వారు తెలియజేస్తున్నారు.

## ముద్రా రుణాలతో 12 కోట్ల మందికి లబ్ధి



న్యూఢిల్లీ : ముద్రా రుణాల పథకం క్రింద 12 కోట్ల మందికి రూ.6 లక్షల కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలు చిన్న తరహా వ్యాపారుల అవసరాలకు తగిన విధంగా కార్యక్రమాలను చేపట్టలేదని ఆరోపించారు. ఈ పథకం గత ప్రభుత్వాలు నిర్వహించిన రుణ మేళాల వంటిది కాదన్నారు.

ప్రజలు సంప్రదాయేతర మార్గంలో పయనించేలా ప్రధాన మంత్రి ముద్రా యోజన ప్రోత్సహించిందని తెలిపారు. వారి కలలు సాకారమయ్యేలా చేసిందన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులు చిన్న తరహా వ్యాపారాలను ఏర్పాటు చేసుకుని, ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఈ పథకం ప్రోత్సహించిందన్నారు. ఈ పథకం లబ్ధిదారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మోదీ మాట్లాడారు.

ప్రధాన మంత్రి ముద్రా యోజనను 2015 ఏప్రిల్ 8న ప్రారంభించారు. కార్పొరేటేతర, వ్యవసాయేతర, చిన్న తరహా, సూక్ష్మ తరహా వ్యాపార సంస్థల ఏర్పాటుకు రూ.10 లక్షల వరకు రుణాలు ఇస్తారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా

### 7గురు మృతి, 15 మంది క్షతగాత్రులు.. సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి..



హైదరాబాద్: కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. మంగళవారం ఉదయం మానకొండూరు మండలం చెంజర్ల వద్ద లారీ-ఆర్టీసీ బస్సులు ఢీ కొట్టాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా, 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదం ధాటికి బస్సు నుజ్జుయిపోయింది. ఘటనా స్థలం భీతావహంగా ఉంది.

గాయపడిన వారు బస్సులో చిక్కుకుపోవడంతో వారిని బయటకు తీసేందుకు అధికారులు, స్థానికులు శ్రమించాల్సి వచ్చింది. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఉన్నతాధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. గీసుకొండకు చెందిన అయిలేని నాగరాజు, ముషీరాబాద్‌కు చెందిన జహీర్ హుస్సేన్‌లుగా తేలింది.

**సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి..**

చెంజర్ల ప్రమాదం గురించి తెలియగానే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జరిగిన ప్రాణనష్టంపై విచారం వ్యక్తం చేసిన ఆయన.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఇక ప్రమాద సంఘటన స్థలానికి చేరిన మంత్రి ఈటల రాజేందర్ విచారం వ్యక్తం చేశారు. సహాయక చర్యలను పర్యవేక్షించిన ఆయన.. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని, గాయపడిన వారి వైద్యానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు.

**మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం చంజర్ల వద్ద జరిగిన రహదారి ప్రమాదం తమను కలిచివేసిందని ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. చికిత్స పొందుతున్న వారందరిని ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణతో కలిసి ఆయన పరామర్శించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని.. ఒక లారీని అధిగమించబోయి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును మూడవ సీటు వద్ద నుంచి చీల్చుకుంటూ పోయిందని మంత్రి చెప్పారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి ప్రకటించారు. అంతేకాకుండా గాయపడ్డ వారందరిని ప్రభుత్వ ఖర్చులతో వైద్యం అందించనున్నట్లు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన.. మరణించిన వారి కుటుంబాలు పరిహారం కోసం చేసే క్లెయిములకు ఆర్టీసీ అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ తెలిపారు.

## నేటి నుంచి 10 లక్షల మంది సమ్మె

### బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో అతలాకుతలం

ముంబయి: దేశంలోని 10 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు తమ వేతన పెంపుపై నిరసనగా బుధవారం నుంచి సమ్మె నిర్వహించనున్నారు. వేతన పెంపుపై చర్చించేందుకు ఇప్పటికే అడిషనల్ చీఫ్ లేబర్ కమిషనర్ (సీఎల్‌సీ)రాజన్ వర్మ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్, ఆర్థిక శాఖ అధికారులు, బ్యాంకుల యాజమాన్యాలు భేటీ అయ్యారు. కానీ, చర్చలు ఫలించలేదు. దీంతో సమ్మె జరుగుతుందని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సి.హెచ్. వెంకటాచలం తెలిపారు. సమ్మెకు సంబంధించిన అంశాల పరిష్కారం కోసం సీఎల్‌సీ వీలైనంత కృషి చేశారు. కానీ, ఎటువంటి ఫలితం లేదు. బ్యాంకు ఉద్యోగుల వేతన పెంపు ప్రతిపాదనలను మరోసారి పరిశీలించేందుకు సానుకూలంగా ఉన్నాం. కానీ, అటువైపు కచ్చితమైన ప్రతిపాదనలు ఏమీ రాలేదు అని ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ ప్రతినిధి తెలిపారు. మే 30, 31వ తేదీల్లో జరిగే సమ్మెలో దాదాపు 10లక్షల మంది ఉద్యోగులు పాల్గొంటారని అంచనా. ప్రతిపాదించిన 2 శాతం వేతన పెంపు ప్రస్తుత పరిస్థితుల్లో ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. అని ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్స్ జనరల్ సెక్రటరీ డి.టి.ఫ్రాంకో తెలిపారు. మరోపక్క పెరిగిన ఎన్‌పీఏలతో ఇబ్బందులు పడుతున్న బ్యాంకులు 2శాతానికి మించి వేతనాలను పెంచే స్థితిలో లేవు. మరో విడత కూడా చర్చలకు బ్యాంకు యాజమాన్యాలు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఎన్‌పీఏలతో బ్యాంకు ఉద్యోగుల జీతాలకు ముడిపెట్టడం ఏమాత్రం భావ్యంకాదని ఉద్యోగ సంఘాలు వాదిస్తున్నాయి.

## నారా లోకేష్ అలా అనడం దుర్మార్గం..

- మహానాడుపై విమర్శలు సహించలేకపోతున్నారు
- బిజెపిపై అసత్యపు ప్రచారాలు తగవు
- విశాఖ భూ కుంభకోణాలలో 'దేశం' నేతల పేర్లు
- బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్



విశాఖపట్నం : బీజేపీ నేతలు తమ శత్రువులని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు, మంత్రి నారా లోకేష్ అనడం దుర్మార్గమని బీజేపీ ఏపీ ఎమ్మెల్సీ మాధవ్ విమర్శించారు. ఆయన మంగళవారం విశాఖలో విలేకరులతో మాట్లాడుతూ.. మహానాడుపై ఎవరైనా విమర్శలు చేస్తే తెలుగుదేశం నాయకులు సహించలేకపోతున్నారని అన్నారు. రమణ దీక్షితులు చేసే ఆరోపణలకు సమాధానం చెప్పకుండా ఎదురుదాడికి దిగుతున్నారని వ్యాఖ్యానించారు. గుజరాత్ పారిశ్రామిక ప్రాంతంలో దలైలా నగరం అభివృద్ధి చేస్తుంటే.. కేంద్ర నిధులు మళ్లించారని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.

దీనిపై అసత్యపు ప్రచారం చేస్తున్నారని, అది ప్రజల భాగస్వామ్యంతోనే నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు. కేంద్ర నిధుల నుంచి ఒక్క పైసా కూడా ఈ నగరంలో పెట్టడం లేదని స్పష్టంగా పేర్కొన్నారు. చంద్రబాబు తాను సీనియర్ అని చెప్పుకుంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారనిఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికలలో చంద్రబాబుకి ఓటేస్తే తెలుగు జాతిని అవమానించినట్లేనని వ్యాఖ్యానించారు.

విశాఖ భూ కుంభకోణాలపై చంద్రబాబు, లోకేష్‌ల పేర్లు వినిపిస్తున్నాయని, సిట్ దర్యాప్తు పూర్తిచేసి నివేదిక ప్రభుత్వానికి ఇచ్చినా ఇంత వరకు ఎందుకు బహిర్గతం చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు.

ఇందులో మంత్రి గంటా శ్రీనివాస్ అనుచరుల పేర్లు ఉన్నాయనే భయపడుతున్నారని, వెంటనే నివేదికను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీబీఎస్ఈ పది ఫలితాలు విడుదల

ఢిల్లీ: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 2017-18 విద్యాసంవత్సరానికి గానూ పదో తరగతి ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. తొలుత సాయంత్రం 4 గంటలకు విడుదల చేస్తామని ప్రకటించినా.. మధ్యాహ్నమే ఫలితాలను వెల్లడించారు. ఓఎంవ.అఱఎ.ఱఅ, ఓఎంవతీవంబశ్రీం.అఱఎ.ఱఅ వెబ్‌సైట్లతో పాటు ఎస్ఎంఎస్ సర్వీస్ ద్వారా కూడా ఈ ఫలితాలను తెలుసుకోవచ్చు.

**ప్రథమ ర్యాంక్ నలుగురికి..**

ఈ ఏడాది దేశవ్యాప్తంగా 16లక్షల మంది పదో తరగతి పరీక్షలు రాశారు. వీరిలో 86.7శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 88.67శాతం మంది బాలికలు, 85.32శాతం మంది బాలురు పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. కాగా.. ఈసారి ప్రథమ ర్యాంకును నలుగురు విద్యార్థులు పంచుకుంటున్నారు. హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన ప్రకార్ మిత్తల్, బిజ్నోర్ (యూపీ)కు చెందిన రింజిమ్ అగర్వాల్, షామ్లీ(యూపీ)కి చెందిన నందిని గార్గ్, కొచ్చిన్(కేరళ)కు చెందిన శ్రీలక్ష్మి 499 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. 27,476 మంది విద్యార్థులు 95శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించారు. తిరువనంతపురం, చెన్నై, అజ్మేర్ ఎక్కువ ఉత్తీర్ణత సాధించిన టాప్ 3 రీజియన్లుగా నిలిచాయి. మార్చిలో నిర్వహించిన ఈ పరీక్షల్లో అవకతవకలు జరిగిన విషయం తెలిసిందే. పదో తరగతి గణిత ప్రశ్నాపత్రం పరీక్ష ముందుగానే లీకైంది. 12వ తరగతి ఎకనామిక్స్ పేపర్ కూడా లీక్ అవడంతో ఆ పరీక్షను మళ్లీ ఏప్రిల్ 25న నిర్వహించారు. అయితే పదో తరగతి గణిత పరీక్షను మాత్రం తిరిగి నిర్వహించబోమని స్పష్టీకరించింది.

## శ్రీవారి సన్నిధిలో ఐపిఎల్ ట్రోఫీ



చెన్నై: ఐపీఎల్‌ను ముచ్చటగా మూడోసారి గెలిచిన తర్వాత చెన్నై సూపర్ కింగ్స్‌కు సొంతగడ్డపై ఘన స్వాగతం లభించింది. టీమ్ చెన్నై వచ్చిన తర్వాత మేనేజ్‌మెంట్ ఐపీఎల్ ట్రోఫీని టీ నగర్‌లోని టీటీడీ ఆలయానికి తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫైనల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌పై 8 వికెట్ల తేడాతో సునాయాసంగా గెలిచింది చెన్నై. ఓపెనర్ వాట్సన్ కేవలం 57 బంతుల్లోనే 117 పరుగులు చేశాడు. 11 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. దీంతో చెన్నై 179 పరుగుల లక్ష్యాన్ని మరో 9 బంతులు మిగిలి ఉండగానే 2 వికెట్లు కోల్పోయి చేజ్ చేసింది.






## రాష్ట్రపతికి కొణతాల రామకృష్ణ లేఖ



విశాఖపట్నం: రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌కు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ లేఖ రాశారు. వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చిన నిధులను కేంద్రం వెనక్కి తీసుకుందని లేఖలో పేర్కొన్నారు. రూ.350 కోట్లను తిరిగి విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినియోగపత్రాలు అందలేదనే సాకుతో నిధులు ఆపడం దారుణమని లేఖలో తెలిపారు. జనహితం పేరుతో ఉత్తరాంధ్ర సమస్యలపై పోరాడుతున్నాని కొణతాల రామకృష్ణ అన్నారు.

## రాష్ట్రం కోసం ఓపిక పట్టాలి

### కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు ఓపికకు జోహార్లు అని కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి వ్యాఖ్యానించారు. విజయవాడలో జరుగుతున్న మహానాడులో మాట్లాడిన సుజనా పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు.

కేంద్రంలో మనకు పనికావడం లేదని చెప్పినా రాష్ట్రం కోసం ఓపిక పట్టాలని చంద్రబాబు చెప్పేవారు. 2016 సెప్టెంబర్‌లో కేంద్రం స్పెషల్ అసిస్టెన్స్ ఇస్తామని చెప్పినా ఇప్పటికీ ఇవ్వలేదు. పేపర్ మీద చెప్పినవి క్షేత్రస్థాయిలో రాలేదు. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉంటేనే దేశానికి మంచిది. పార్లమెంట్ చట్టం చేస్తే కేంద్రం అమలు చేయాలి.. అదీ చేయలేదు. కేంద్రం అసమర్థతను టీడీపీ ఎత్తి చూపింది. 80శాతం హామీలు నెరవేర్చామని బీజేపీ చెప్పడం హాస్యాస్పదం. టీడీపీ పోరాటంతోనే కొంతమేర అయినా సాధించగలిగాం. 2019లో ఓటర్లు కేంద్రం అన్యాయాన్ని గుర్తించి ఓటెయ్యాలి.

చట్టంలోని లోపాలను సవరణ చేసే అవకాశమున్నా చేయలేదు. పార్లమెంట్‌లో చట్టం చేస్తే ఆర్థిక సంఘాలు కాదు కదా.. ఏపీ ఆపలేవు. కేంద్రం అసలు వైఖరి ఈ ఆరు నెలలుగా బయటపడుతోంది. 25మంది ఎంపీలు గెలిస్తే కేంద్ర స్థాయిలో సత్తా చాటుతాం. కాంగ్రెస్‌కు డిపాజిట్లు రావు.. బీజేపీకి గెలిచిన సీట్లు మన పుణ్యమే అని సుజనా చౌదరి చెప్పుకొచ్చారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com

# ధరల పెరుగుదలపై ధర్నా

యానాం : నియోజకవర్గంలో వివిధ పన్నుల ధరలు పెరగడంపై నిరసిస్తూ యానాం పీపుల్స్ ఫోరం పలువురు ధర్నా నిర్వహించారు మంగళ వారం సాయంత్రం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట వివిధ రకాల విద్యుత్, ఇంటి, పెట్రోలు తేడాలేకుండా పన్నులు పెంచి వసూలు చేయడంపై ప్రజలపై భారాలు మోపడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగదని వెంటనే పన్నులను తొలగించేలా చర్యలు చేపట్టాలని బ్యానర్లు చేతబూని సుమారు గంట పాటు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం పెంచిన పన్నులు తగ్గించేలా సత్వరం చర్యలు చేపట్టాలని గతంలో ఎన్నడ లేనివిధంగా పన్నులు వసూలుచేయడం ఏమిటని ప్రశ్నించారు. 25 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు వచ్చిన ప్రభుత్వాలు ఎటువంటి పన్నులు వేయాలేదని నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపుతూ అధిక ధరలతో పన్నులు విధించడం తగదని యానాం పీపుల్స్ ఫోరం నాయకులు దవులూరి పతి ప్రశ్నించారు. ఇది ప్రజలందరికీ సమస్యగా మారిందని దీనిపై ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ధర్నా అనంతరం రిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వర రావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జి గోవింద జయరామారావు, పలువురు నాయకు లు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## 7వ తేదీ వరకు కొనసాగనున్న విద్యార్థుల వేసవిశిబిరాలు



పెద్దాపురం : పెద్దాపురం బ్రాంచి లైబ్రరీలో జూన్ 7వ తేదీ వరకు విద్యార్థులకు వేసవి శిబిరాలు నిర్వహించబడుతాయని గ్రేడ్ 1 లైబ్రరియన్ ఎస్ సత్యనారాయణ తెలిపారు. ఈ శిబిరాలలో మహారాణీ కళాశాల విశ్రాంతి అద్యాపకులు జ్యోత్సుల కృష్ణబాబు వేసవి శిబిరాలలో 28, 29 తేదీలలో విద్యార్థులకు పద్యపఠనం, గురు శిష్యసంబంధం, కోపాన్ని జయించడం, పుస్తక పఠనం మొదలగు విషయాల గురించి బోధించారు. నిర్వహించిన పోటీలలో మొదటి బహుమతి ఎస్ శ్వేత 6వ తరగతి, 2వ బహుమతి ఎన్.టి. హర్షిణి 8వ తరగతి, 3వ బహుమతి ఇ. ఆన్సీలు గెల్చుకున్నట్లు తెలిపారు. బహుమతులుగా కథల పుస్తకాలు, పెన్నులు, బహుకరించడం జరిగినట్లు సత్యనారాయణ తెలిపారు.

# సిక్కోలు ఘనత చాటిన రవి...

## రాజస్థాన్ రాష్ట్ర గవర్నర్‌కు ఎ.డి.సి.గా నేడు బాధ్యతలు స్వీకరణ



శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన డబ్బీరు రవి రాజస్థాన్ రాష్ట్ర గవర్నర్ కళ్యాణ్ సింగ్ వద్ద ఎడిసిగా నియమితులయ్యారు. వాయుసేనలో స్వాడ్రన్ లీడర్ గా భాద్యతలు నిర్వహిస్తున్న డి.రవిని గవర్నర్ ఎడిసిగా నియమించడం జిల్లాకు అరుదైన గౌరవం దక్కింది. ప్రస్తుతం రాజస్థాన్‌లోని బికనీర్ వాయుసేన కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న 28 ఏళ్ల డబ్బీరు రవిని గవర్నర్ ఎడిసిగా నియమిస్తూ వాయుసేన విభాగం అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో మంగళవారం ఆయన రాజ్ భవన్‌లో పదవీ బాధ్యతలను మంగళవారం చేపట్టారు. ఇప్పటి వరకూ ఎడిసిగా పనిచేస్తున్న మేజర్ అభిమన్యు స్థానంలో ఈయన పదవినీ స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లాలోని సామాన్య కుటుంబంలో జన్మించిన డబ్బరు రవి తండ్రి కృష్ణార్జున రావు, తల్లి కుమారలకు రెండవ సంతానం. ప్రైవేటు ఉద్యోగిగా పనిచేసిన తండ్రి ప్రేరణ, రవి అన్న ప్రతాప్ వాయిసేనలోనే వైద్య విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా డి.రవి శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఉన్న ఐటమ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసించి వాయిసేనలో పనిచేస్తున్నారు.

ఈయన రాజస్థాన్ రాష్ట్ర గవర్నర్ వద్ద ఎడిసిగా నియమితులు కావడం జిల్లాలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుండి ఎన్నో ఒడిదుడుకులకు ఎదుర్కొన్న రవి పట్టుదలతో ఉన్నత స్థానాన్ని సంపాదించడంపట్ల ఆయన సహచర విద్యార్థు లు, ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.

# సంక్షేమ పథకాలే టీడీపీని గెలిపిస్తాయి : రాధమ్మ



అమలాపురం : ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా స్థానిక సూర్యనగర్‌లో జిల్లా తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి బి.ఎస్. రాధమ్మ ఆధ్వర్యంలో కార్యకర్తలు సమక్షంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి రాధమ్మ పూలమాల లువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించే మహానాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు వల్ల ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కిలో 2 రూపాయల బియ్యం, పేదలకు పంచె, దోవతి, పక్కా గృహం వంటి పథకాలను అమల్లోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనని, సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి నందమూరి తారక రామారావు కృషిచేసారన్నారు. అలాగే ఎన్టీఆర్ బాటలోనే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పయనిస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్నారని ఆ కృషి ఫలితమే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా గెలుస్తుందన్నారు. అనంతరం విజయవాడలో జరుగుతున్న మహానాడులో పాల్గొని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి ఆయనకు మెమెంటో అందజేసి, దుశ్శాలువాతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శ్రీనివాసరావు, కుందూరి రాజా, కె.శ్రీనివాస్, ఆర్.తాతాజీ, దొంగ నాగేశ్వరరావు, ఉందుర్తి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# చదువుఅంటే ఇష్టపడేలా చేయడమే లక్ష్యం

తాళ్లరేవు: ప్రభుత్వం పాఠశాలలో చదివే ప్రతీవిద్యార్థి చదువు అంటే ఇష్టపడేలా చేయడమే విద్యాశాఖ లక్ష్యం అని ఎస్ఎస్ఎసిఎంఒ ఇంటి వెంకటరావు అన్నారు. మండలంలోని సొల్లంగిపేట, బాలికల గురుకుల పాఠశాలలో జ్ఞానదారి కార్యక్రమం పాటించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 6, 10 తరగతులలో ప్రవేశించే విద్యార్థులకు లెక్కలు, ఇంగ్లీషు, సైన్స్ సబ్జెక్ట్‌లో మరింత మెలకువలు తెలియజేస్తామన్నారు. మూడు సబ్జెక్ట్‌లలో నిష్ణేతులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ ఎ. మంగయ్యమ్మ మాట్లాడారు. జూన్ 9వ తేదీ వరకు జ్ఞానదారి కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలో 500 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉండగా తొలి 50 మంది మాత్రమే హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎటిఒ దేవుడు, కరప ఎంఇఒ పులి కృష్ణవేణి, పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, ప్రధానోపాధ్యాయులు మందాల వీరభద్రరావు, ఎ. లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్‌సిఇ పదోతరగతి పరీక్షా ఫలితాలు విడుదల

యానాం : యానాం జవహర్ నవోదయ విద్యాలయలో జరిగిన పదోవతరగతి (సిబిఎస్‌సిఇ) 20 మందివిద్యార్థులు హాజరుకాగా నూటికి నూరుశాతం ఉత్తీర్ణులయినట్లు విద్యాలయం ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ దీప్తిరాజు విద్యార్థులను, సిబ్బందిని అభినందించారు. 2018 మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షలలో బలభద్రుని ఎస్ వెంకట్, ఎం. సుభాస్, యజ్ఞసాయి, మణికంఠ, టి. లీల సత్యసాయి, వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారన్నారు. నూటికి నూరుశాతం ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాలయ చైర్మన్ పరిపాలనాధికారి దవులూ సుబ్రమణ్యేశ్వరరావు, పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు అబినందించారు.

## నిత్య అన్నదాన పధకానికి రూ.లక్ష విరాళము



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి రాజమహేంద్రవరం ఆర్యాపురానికి ఎన్.అమ్మాజీ రూ.1,00,116/విరాళంగా ఈవో ఎమ్.జితేంద్రకు అందజేశారు. దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీన ఎన్.సూర్యరావు పేరున అన్నదానం జరిపించాలని కోరారు.

## సీనియర్ పాత్రికేయునికి సత్కారం



ఆలమూరు : ఆలమూరు సీనియర్ పాత్రికేయుడు గ్రంథాలయ సంస్థ విశ్రాంతి ఉద్యోగి గట్టి వెంకట్రావు జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా మండల కేంద్రం, ఆలమూరులో మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు మంగళవారం జిల్లా బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు, పాత్రికేయుడు పెద్దింటి కాశీ ఆధ్వర్యంలో దుశ్శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాతి బుజ్జి, డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు కొత్తూరి వీరన్ననాయుడు, చొప్పెల్ల పి.హెచ్.సి. అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఆకుల రామకృష్ణ, ఆలమూరు శ్రీకృష్ణ దేవరాయ కాపు సంఘం అధ్యక్షులు, వైయస్సార్‌సిపి నాయకులు చల్లా సత్యనారాయణ (నానాజీ), పాత్రికేయులు చీకట్ల శివన్నారాయణ, ఐ.దామోదరం, సుంకర శ్రీనివాసు, చిర్రా శ్రీనివాసు, ఇలపర్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 400 లీటర్ల నాటు సారా స్వాధీనం



యానాం : సముద్ర తీరప్రాంతమైన ఐలాండ్ భూములో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి 400 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఆరవి సెల్వన్, ఎస్ఐ బడుగు అల్ఫన్స్‌రాజు తెలిపారు. మంగళవారం ఉదయం ఎస్‌పి నితిన్ గోహల్ ఆదేశాలమేరకు, వచ్చిన సమాచారం మేరకు గిరియంపేటను ఆనుకొని ఉన్న ఐలాండ్ నెంబర్ 2లో తరలింపుకు సిద్ధంగా ఉన్న సుమారు రూ. లక్ష విలువచేసే 8 ప్లాస్టిక్ టిన్నులలో ఒక్కొక్క టిన్‌లో 50 లీటర్ల చొప్పున మొత్తం 400 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ నాటుసారాను యానాం ఎక్సైజ్ శాఖ డిప్యూటీ తహశీల్దారు సైజ్‌కు పరిపాలనాధికారి కార్యాలయం వద్ద అప్పగించారు.

అనంతరం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ దవులూరి సుబ్రమణ్యేశ్వరరావును కలిసి దాడుల వివరాలను వివరించారు. స్వాధీనం చేసుకున్న నాటు సారాను గోదావరిలో ధ్వంసం చేయనున్నట్లు డిటి సైజ్ తెలిపారు. ఈ దాడులలో పోలీసు కానిస్టేబల్ లక్ష్మీనారాయణ, ఏసురాజు, డి. శివ, తదితరలు పాల్గొన్నారు.

## రాజధాని నిర్మాణానికి రూ.లక్ష విరాళం ఇచ్చిన ఎం.జీ.ఆర్.



విజయవాడ: నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణానికి తనవంతు సహకారంగా రూ. 1,00,000/- విరాళం అందించిన ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవిందరావు తెలుగుదేశం పార్టీ మహానాడు చివరి రోజు కార్యక్రమంలో పాల్గొన్న ఎం.జీ.ఆర్ ముఖ్యమంత్రికి లక్ష రూపాయల చెక్‌ను ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, పితాని సత్యనారాయణ, కలిశెట్టి అప్పలనాయుడు తదితరులుఉన్నారు.

# చేపలు పట్టడం శిక్షార్హం

పిఠాపురం : యు.కొత్తపల్లి మండలం పాత ఇసుకపల్లి నందలి వనపర్తి వెంకట రంగం కుటుంబ సభ్యులకు చెందిన చెరువులో చేపలు పట్టడం శిక్షార్హము. ఈ చెరువు వెంకట రంగం కుటుంబ సభ్యులకు చెందినదైనప్పటికీ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు చెరువును దౌర్జన్యంగా కాజేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ వివాదం పై పిఠాపురం మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో దావా నడుస్తోంది. అయితే చెరువును కబ్జాచేయిడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తుల ప్రవేశాన్ని నిలుపు చేస్తూ కోర్టు ఇంజక్షన్ ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి కోర్టు ఇంజక్షన్ తొలగించింది. కానీ దౌర్జన్యంగా చెరువు కబ్జా చేయడానికి గానీ, చేపలు పట్టుటకు గానీ, కొబ్బరి కాయలు తీయడానికి గానీ అనుమతి ఇవ్వలేదు.

ఈ వివాదం పై ఇరుపక్షాలు కోర్టులో వివాదం నడుస్తోంది. ఇటువంటి స్థితిలో చెరువు చేపలు పట్టడం తీవ్రమైన కోర్టు ధిక్కార నేరం. అందువల్ల చేపలు పట్టడం గానీ, కొబ్బరికాయలు తీయించడం గానీ నేరంగా పరిగణించి సివిల్, క్రిమినల్ చర్యలుకు బాధ్యులు కావలసియుంటుంది. రెవెన్యూ రికార్డుల ప్రకారం కుటుంబ వారసత్వం ప్రకారం చెరువు వనపర్తి వెంకట రంగం కుటుంబానికి మాత్రమే చెందుతుంది. కావున ఈ నిబంధనలని, కోర్టుని ధిక్కారించి ఎవరు చెరువు వద్దకు వెళ్ళినా కఠిన శిక్షకు గురువుతారని తెలియజేస్తున్నారు.


## మోదుకూరులో కౌలు రైతుల ఋణమేళాపై అవగాహన సదస్సు

ఆలమూరు : ఆలమూరు మండల పరిధిలోని మోదుకూరు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కౌలు రైతుల ఋణమేళాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయాధాకారి కె.వి.ఎన్. రమేష్‌కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం కౌలు రైతు ఋణ అర్హత కార్డులు తీసుకున్న రైతుమిత్ర గ్రూపుల రైతులు, కౌలు రైతులు అందరూ ఈ నెల 31వ తేదీలోపు రెవిన్యూశాఖ ద్వారా రెన్యువల్ చేయించుకోవాలని ఆయన తెలియజేసారు. ఎంటియు-1064 (అమర), ఎంటియు-1075 (పుష్యమి) వంటి రకాలు రైతులు సాగుచేసుకోవాలని ఆయన తెలిపారు. ఎంటియు-1064, ఆర్.పి.బయో-226 కేజీకి రూ.5/-లు సబ్సిడీపై వ్యవసాయశాఖ కార్యాలయంలో అందుబాటులో వున్నాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యడ్లపల్లి వెంకట్రావు, ఎంపిఈఓలు కె.దుర్గాదేవి, ఆర్.వీరవేణి, రైతులు ముత్యాల బాపన్న చౌదరి, రావూరి ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల్లో పుట్టిన వాడినే కానీ బలహీనుణ్ణికాదు

## శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం

రావులపాలెం : ఈ నెల 24న కాకినాడలో జెడ్‌పి సమావేశంలో మొదటగా కొత్తపేట శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి తనపై కాయితాలు విసురుతూ దర్టీఫెలో అంటూ పరుష పదజాలంతో దూషించిన మీదటే సహనం కోల్పోయిన నేను వాటర్ బాటిల్ విసిరానని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జెడ్పి సమావేశంలో జరిగిన కొన్ని వాస్తవాలు మీడియా కంట పడలేదని ఆవేదన వ్యక్తంచేస్తూ నాడు జరిగిన సంఘటనలను మీడియాకు వివరించారు. జిల్లా ప్రతిపక్ష నేత, రావులపాలెం జెడ్పిటిసి సభ్యుడు పొడగట్లపల్లి ఇసుక ర్యాంపులో అక్రమాలు జరుగుతున్నాయని, ఆరోపిస్తుండగా దానికి వివరణ ఇస్తున్న సమయంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కలుగజేసుకొని ఇసుక అక్రమాల్లో ప్రతి ర్యాంపులోను శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం వెనుక ఉండి నడిపిస్తున్నారని పేరు పెట్టి మరీ వ్యాఖ్యానించి వ్యక్తిగత దూషణలకు పాల్పడుతుండగా క్షణికావేశంలో ఆయనపై వాటర్ బాటిల్ విసరడం జరిగిందన్నారు. పూర్తి స్థాయిలో ప్రారంభం కాని ఇసుక ర్యాంపులో కోట్ల రూపాయల ఇసుక ప్రక్కదారి పట్టిందనడం హాస్యాస్పదం అన్నారు. జగ్గిరెడ్డి స్వగ్రామం గోపాలపురంలో నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా రాత్రి వేళ ఇసుక మిషన్లతో తవ్వి అక్రమంగా సాగిస్తూ తనపై బురద జల్లేందుకు ప్రయత్నించడం వల్లే వాస్తవాన్ని చెప్పడంలో తాను జగ్గిరెడ్డిపై వాదించడం జరిగిందని తెలిపారు. ఈ వాస్తవాలను తన కుల సంఘాలకు తన అభిమానులకు



తెలియజేయనున్నట్లు రెడ్డి సుబ్రహ్మణ్యం వెల్లడించారు. ఈ మేరకు ఈ నెల 31న సాయంత్రం 4 గంటలకు శెట్టిబలిజ కమ్యూనిటీ హాలులో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వాస్తవాలను తన అనునయలకు, ప్రజలకు, అభిమానులకు తెలియజేసి జగ్గిరెడ్డి అక్రమాలను దుయ్యబట్టేందుకు సంసిద్ధం అవుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం తమ కులాల ప్రజలే నిర్ణయం తీసుకుంటారని సుబ్రహ్మణ్యం వెల్లడించారు. ఈ సమావేశంలో మండల ప్రతిపక్ష నేత కుడుపూడి శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ బండారు వెంకట సత్తిబాబు, మండల టిడిపి అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు, పెచ్చెట్టి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంకకు శ్రీదేవి అవార్డు



బాలీవుడ్ కథానాయిక ప్రియాంక చోప్రాకు అరుదైన గౌరవం దక్కింది. 2018 ఝార్ఖండ్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఆమెను శ్రీదేవి ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించారు. ఈ అవార్డును ప్రియాంక తరఫున ఆమె తల్లి మధు చోప్రా చిత్రోత్సవానికి హాజరై, అందుకున్నారు. దర్శకుడు మహేశ్ భట్ అవార్డును ఆమెకు ప్రదానం చేశారు. ఈ మేరకు ప్రియాంక వీడియో సందేశం ద్వారా ధన్యవాదాలు చెప్పారు. శ్రీదేవి స్మారక అవార్డును అందుకోవడం చాలా గొప్పగా ఉందన్నారు. ఆమె తనకు ఇష్టమైన నటి అని పేర్కొన్నారు.

ప్రియాంక గత కొన్ని ఏళ్లుగా పలు హాలీవుడ్ సినిమాలు, అమెరికన్ టీవీ సిరీస్ క్వాంటికో షూటింగ్‌లతో బిజీగా ఉన్నారు. 2016 జై గంగాజల్ తర్వాత ఆమె బాలీవుడ్‌లో తాజాగా భారత్ అనే చిత్రానికి సంతకం చేశారు. ఇందులో ఆమె సల్మాన్‌కు జోడీగా కనిపించనున్నారు.

ఇందులో దిశా పటానీ, టబు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అలీ అబ్బాస్ జఫర్ దర్శకుడు. 2019 రంజాన్‌కు ఈ సినిమా విడుదల కాబోతోంది.

## పిడుగుపాటుకు 15 మంది మృతి

లక్నో: తుపాను, పిడుగుల కారణంగా ఉత్తరప్రదేశ్‌లో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 10 మంది గాయపడ్డారు. ఉన్నావోలో ఆరుగురు మృతి చెందగా, రాయబరేలీ, కాన్పూరు, ఫిలిభిత్, గోండా జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయినట్టు యూపీ రిలీఫ్ కమిషనర్ సంజయ్ కుమార్ తెలిపారు. క్షతగాత్రుల్లో నలుగురు ఉన్నావోకు చెందిన వారు కాగా, కన్నౌజ్, రాయ్‌బరేలీలో ముగ్గురు చొప్పున గాయపడినట్టు ఆయన పేర్కొన్నారు. ఈనెల 2,3 తేదీల్లో తుపాను కారణంగా ఐదు రాష్ట్రాల్లో 134 మంది మృతి చెందగా, 400 మందికిపైగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 80 మంది మృతి చెందారు.

# పాఠశాలల్లో ఇకపై ప్రధాని మోదీ జీవితంపై పాఠాలు




మోదీ ప్రభుత్వ ఘనతలను ఇకపై పాఠాల రూపంలోనూ వినవచ్చు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం చాచా చౌదరి మరియు నరేంద్ర మోదీ పేరుతో ఓ పుస్తకాన్ని రూపొందించింది. మహారాష్ట్రలోని పాఠశాలల్లో ఈ పుస్తకాలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశారు. నరేంద్ర మోదీ అతి సాధారణ స్థాయి నుంచి దేశ ప్రధాన మంత్రి వరకు ఎదిగిన విధానాన్ని ఈ పుస్తకంలో వివరించారు. దీంతో పాటు మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రధాన పాఠ్య పుస్తకానికి అనుబంధంగా ఎక్స్ట్రా అకడమిక్ కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని తీసుకొచ్చినట్లు ప్రభుత్వం చెబుతోంది. మోదీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డిజిటల్ ఇండియా, ఉజ్వల్ యోజన, జన్ ధన్ యోజన తదితర పథకాలతో పాటు స్వాతంత్ర్యం తర్వాత అతిపెద్ద ఆర్థిక సంస్కరణగా అభివర్ణిస్తున్న జీఎస్‌టీ గురించి పుస్తకంలో ప్రస్తావించారు.

కేంద్ర ప్రభుత్వ సర్వా శిక్షా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాలను పంపిణీ చేయనున్నారు. పుణే జిల్లాలో ఇందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు చేశారు.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పాఠ్య పుస్తకంపై విపక్షాలు విమర్శల వర్షం కురిపిస్తున్నాయి. గొప్ప గొప్ప మహానుభావుల జీవిత చరిత్రల గురించి చెప్పడం మానేసి మోదీ గురించి డబ్బా కొట్టుకోవడం ఏంటని ఎన్‌సీపీ నేతలు మండిపడుతున్నారు.

## పథకం ప్రకారమే వైసీపీ ఎంపీలను పిలిచారు: యనమల

విజయవాడ: వైసీపీ ఎంపీల రాజీనామాలు ఆమోదించినా.. ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదని ఏపీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యక్తిగతంగా వెళ్లి రాజీనామాలు ఇస్తే ఆ రోజే ఎందుకు ఆమోదించలేదని మంత్రి ప్రశ్నించారు. రాజీనామాలపై పథకం ప్రకారం స్పీకర్ వైసీపీ ఎంపీలను పిలిచారని, బీజేపీ, వైసీపీ డ్రామా ఆడుతున్నాయని మంత్రి మండిపడ్డారు. ఇన్ పర్సన్ గానీ, అవుట్లోగానీ మెంబర్ రిజిగ్నేషన్ సబ్మిట్ చేస్తే వెరిఫికేషన్ అవసరం లేదని, ఏదైనా ఫ్యాక్స్, థర్డ్ పర్సన్‌తో రిజిగ్నేషన్ పంపితే అప్పుడు స్పీకర్ వెరిఫికేషన్ చేయాలని యనమల అన్నారు. వైసీపీ ఎంపీలు అందరూ కలిసి స్పీకర్‌కు ఇస్తే ఇంతవరకు ఎందుకు ఆమోదించలేదని ఆయన ప్రశ్నించారు.



మహానాడు ముగింపు సభలో రక్తదానం చేస్తున్న ఐటి మంత్రి నారా లోకేష్

# తిరుమల వెళ్తున్నారా? ఇలా ప్లాన్ చేసుకోండి!



తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు దేశం నలుమూలల నుంచి రోడ్డు, రైలు, విమాన ప్రయాణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. తిరుపతి రైల్వే స్టేషన్లో దిగగానే.. విష్ణు నివాసం నుంచి తిరుమల కొండపైకి బస్సులు అందుబాటులో ఉంటాయి. కాలి నడకన వెళ్లేవారు విష్ణు నివాసంలో లగేజ్ ఇచ్చి.. తిరుమలలో తిరిగి తీసుకోవచ్చు.

**కాలినడకన ఇలా..:** అలిపిరి, శ్రీవారి మెట్టు నుంచి తిరుమలకు కాలినడకన చేరుకోవచ్చు. అలిపిరి నుంచి ఎప్పుడైనా సరే నడిచి వెళ్లొచ్చు. అయితే, శ్రీవారి మెట్టు నుంచి వెళ్లేవారికి ఉదయం 6 గం. నుంచి సాయంత్రం 6 గం. వరకు అనుమతి ఇస్తారు. కేవలం గరుడోత్సవం సమయంలోనే ఈ మార్గం 24 గంటలు అందుబాటులో ఉంటుంది.

**దివ్య దర్శనం:** కాలి నడకన వచ్చే భక్తులకు మార్గమధ్యలో తితిదే దివ్యదర్శనం టోకెన్ల ఉచితంగా ఇస్తుంది. ఈ టోకెన్లు పొందిన భక్తులకు ఉచిత దర్శనం, లడ్డూ ప్రసాదం ఇస్తారు. అదనపు లడ్డూ కావాలంటే రూ.10 చొప్పున రాయితీ ఇస్తారు. శ్రీవారి దర్శనానికి వచ్చే వికలాంగులు, వృద్ధులకు కూడా తితిదే ప్రత్యేక ప్రవేశ అవకాశం కల్పిస్తోంది. మందిరం మహాద్వారం సమీపం నుంచి ఆలయంలోకి చేరుకునే సౌలభ్యం కల్పించింది. రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గం. వరకు మాత్రమే అనుమతిస్తారు. ఇందుకు తగిన ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలి.

**వసతి సౌకర్యం:** తిరుమల కొండపైన ఉచిత వసతి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. హాథీరాంజీ మఠం, జీయర్ మఠం, శంకరమఠం తదితర సంస్థల ఆధ్వర్యంలోనూ వసతి లభిస్తుంది. దాదాపు 15వేల కాటేజీలు భక్తులకు వసతి కల్పిస్తున్నాయి. ఆన్‌లైన్ ద్వారా ముందుగా రిజర్వ్ చేసుకునే సదుపాయం కూడా ఉంది.

**ఆన్‌లైన్లో ఇలా బుక్ చేసుకోవాలి:** 56 రోజులకు ముందుగానే ఆన్‌లైన్లో స్వామివారి దర్శన టిక్కెట్లను పొందవచ్చు. కొన్ని ప్రత్యేక రోజుల్లో దేవస్థానం వారు టికెట్ల సంఖ్య తగ్గిస్తుంది. ఇంటర్నెట్, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా టికెట్లు కొనుగోలు చేయొచ్చు. టికెట్లపై ముద్రించిన దర్శన వేళల్లోనే ఆలయానికి చేరుకోవాలి. రూ.300ల ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు రోజూ 26 వేలు వరకు అందుబాటులో ఉంటాయి. ఒక్కోసారి తితిదే వాటిని తగ్గిస్తుంది కూడా. భక్తులు సంప్రదాయ వస్త్రధారణ దర్శనానికి వెళ్లాలి. భక్తుల తప్పకుండా తమ ఆధార్ కార్డ్ లేదా ఏదైనా గుర్తింపు కార్డును వెంట తీసుకెళ్లాలి.

**చిన్నారులకు ప్రత్యేకం:** ఏడాదిలోపు చంటి పిల్లల తల్లిదండ్రులకే కాకుండా ఐదేళ్లలోపు వయసున్న పిల్లల తల్లిదండ్రులకు కూడా తిరుమల వెంకన్న దర్శన భాగ్యాన్ని కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి బుధవారం పిల్లల తల్లిదండ్రులను తిరుమలలోని సుపథం ప్రవేశమార్గం ద్వారా అనుమతించి స్వామివారి దర్శనం కల్పించనున్నారు.

**ఈ రోజుల్లో రద్దీ ఎక్కువ:** వేసవి సెలవులు, ప్రత్యేక దినాలు, బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీవారి దర్శనానికి కొన్ని గంటల వ్యవధి పడుతుంది. కాబట్టి భక్తులు ఆయా రోజుల్లో కాకుండా, తక్కువ రద్దీ ఉండే రోజుల్లోనే దర్శనం చేసుకునేలా ప్లాన్ చేసుకోవడం మంచిది. ముఖ్యంగా శని, ఆదివారాల్లో తిరుమల ఎక్కువ రద్దీగా ఉంటుంది.

**ఉచిత భోజనం:** తిరుమల ఆలయానికి సమీపంలోనే మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సముదాయంలో ఉదయం 9.30 నుంచి రాత్రి 10 గంటల వరకూ ఈ అన్నప్రసాదం అందుబాటులో ఉంటుంది. ఇక్కడ భక్తులకు రుచి, సుచికరమైన భోజనం ఉచితంగా లభిస్తుంది.

**విమానాశ్రయం నుంచి..** : రేణిగుంట విమానాశ్రయం నుంచి తిరుమలకు నిత్యం మధ్యాహ్నం ఒక ఆర్టీసీ సూపర్ లగ్జరీ సర్వీసు అందుబాటులో ఉంటుంది. ఈ బస్సు తిరుమలలో ఉదయం 11 గంటలకు అందుబాటులో ఉంటుంది. ఇది విమానాశ్రయానికి మధ్యాహ్నం 12.30 నిమిషాలకు చేరుతుంది. విమానాశ్రయం నుంచి ట్యాక్సీల్లో కూడా చేరుకోవచ్చు. సొంత వాహనాల్లో సైతం తిరుమల చేరుకోవచ్చు.

**సూచన:** తితిదే నిబంధనలు ఎప్పటికప్పుడు మారతాయి. మీకు ఏమైనా సందేహాలు ఉంటే దయచేసి ఈ టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి మాట్లాడగలరు. 1800 4254141, 1800 425333333; కాల్ సెంటర్ 8772277777, 8772233333

# ఏకాభిప్రాయం కొరవడింది

## జేడీఎస్, కాంగ్రెస్‌లపై ప్రకాశ్ రాజ్ ఘాటైన ట్వీట్



బెంగళూరు : కర్ణాటకలో కుమార స్వామి నాయకత్వంలో జేడీఎస్-కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ నెల 23న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రివర్గం ఏర్పాటు కాలేదు. మంత్రి పదవుల పంపకంపై జేడీఎస్, కాంగ్రెస్ మధ్య ఏకాభిప్రాయం కొరవడింది. బుధవారం మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని మొదట్లో అనుకున్నారు. కానీ ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఉప ముఖ్యమంత్రి పదవి, మరికొన్ని మంత్రి పదవుల పంపకంపై కాంగ్రెస్ పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మరికొన్ని రోజులు ఆగితే కానీ రాష్ట్రంలో పూర్తి స్థాయి ప్రభుత్వం ఏర్పడే అవకాశం కనిపించడం లేదు. దీంతో పరిపాలన సాధారణ స్థాయికి చేరలేదు. దీనిపై సినీ నటుడు ప్రకాశ్ రాజ్ స్పందించారు. ఈ రెండు పార్టీలకు సున్నితంగా ఓ హెచ్చరికలాంటి సందేశం ట్వీట్ చేశారు.


కర్ణాటక...... డియర్ జేడీఎస్, కాంగ్రెస్. వారమవుతోంది. దయచేసి త్వరగా మంత్రి పదవులను ఖరారు చేసి, మంత్రివర్గాన్ని ప్రకటిస్తారా? ప్రభుత్వం ఏర్పడాలని, పరిపాలన సాగాలని ప్రజలం కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు.

# భారత్, పాకిస్థాన్ సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ : భారతదేశం, పాకిస్థాన్ 2003లో కుదుర్చుకున్న కాల్పుల విరమణ అవగాహనను సంపూర్ణంగా అమలు చేయాలని మంగళవారం నిర్ణయించాయి. ఇకపై ఈ ఒప్పందాన్ని ఇరు దేశాలు ఉల్లంఘించరాదని నిర్ణయించాయి. ప్రత్యేక హాట్‌లైన్ ద్వారా ఇరు దేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్స్ (డీజీఎంఓ) మంగళవారం చర్చలు జరిపారు. నియంత్రణ రేఖ, వర్కింగ్ బౌండరీ వెంబడి పరిస్థితులపై డీజీఎంఓలు సమీక్షించారు. ప్రస్తుత పరిస్థితులను మెరుగుపరిచేందుకు నిజాయితీగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

సరిహద్దుల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రశాంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఏమైనా సమస్యలు ఉత్పన్నమైనపుడు స్థానిక కమాండర్ల స్థాయిలో ఫ్లాగ్ మీటింగ్స్, ఇరు దేశాల మధ్య ఏర్పాటైన ప్రత్యేక హాట్‌లైన్ ద్వారా చర్చలు జరిపి పరిష్కరించుకోవాలని నిర్ణయించారు.

డీజీఎంఓల హాట్‌లైన్ చర్చ మంగళవారం సాయంత్రం 6 గంటలకు జరిగినట్లు భారత సైన్యం ఏడీజీ పీఐ ఓ ట్వీట్‌లో తెలిపారు.




# సింధు కార్యసాధకురాలు

## భారత బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్



హైదరాబాద్: భారత స్టార్ షట్లర్ పీవీ సింధు కార్యసాధకురాలని, ఆమె నోటి నుంచి 'కాదు' అనే సమాధానం ఎప్పుడూ రాదని భారత బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో గోపీచంద్ పాల్గొన్నాడు.

ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ అమ్మాయిలు ఏదైనా సాధించాలనుకుంటే.. పట్టుదల, ఏకాగ్రతతో సొంతం చేసుకుంటారని తన శిష్యులు పీవీ సింధు, సైనా నెహ్వాల్‌ను చూసిన తర్వాతనే తనకా విషయం అర్థమైందని వివరించారు.

### సైనాకు పట్టుదల ఎక్కువ

తన దూకుడైన స్వభావంతో అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధించాలనే పట్టుదల సైనాలో చూశానని తెలిపారు. భారత మహిళా షట్లర్లు అంతర్జాతీయ మ్యాచ్‌లను గెలవగలరని, దానిని నిరూపించాలనే పట్టుదల సైనాలో తాను చూశానని గోపీచంద్ వెల్లడించారు.

### ప్రత్యర్థి ఎవరైనా సరే గెలుపే లక్ష్యంగా బరిలోకి

'తన ప్రత్యర్థి సీనియర్ ఇండియనా లేక వరల్డ్ నంబర్ 1, 2 లేదా 3 అనేది ఆలోచించదు. మ్యాచ్‌కి ముందు మా ఇద్దరి మధ్య సుదీర్ఘ సంభాషణలు, అరగంట సేపు లెక్చర్లు ఉండవు. తాను బరిలోకి దిగేటప్పుడు 'ప్రత్యర్థిని ఓడిస్తాను'. మ్యాచ్ ముగిసిన తర్వాత 'నేను గెలిచాను' అని మాత్రమే చెబుతుంది' అని గోపీచంద్ తెలిపారు.

### పీవీ సింధు విజయ రహస్యాన్ని బయటపెట్టిన గోపీచంద్

మరో స్టార్ షట్లర్ పీవీ సింధు విజయ రహస్యాన్ని కూడా గోపీచంద్ బయటపెట్టారు. 'నేను 4 గంటలకే లేచి ధ్యానం చేస్తా. ఆ తర్వాత 5.30 నుంచి సైనా, శ్రీకాంత్, మిగతా వారికి శిక్షణ ఉంటుంది. దీంతో సింధు కోసం తగిన సమయం ఉండేది కాదు' అని గోపీచంద్ వెల్లడించారు.

### సింధుని ఉదయం 4.15కు రమ్మని చెప్పా

సింధుని ఉదయం 4.15కు రమ్మని చెప్పా

'ఆమె సబ్ జూనియర్ నేషనల్స్ ఆడడం మొదలుకాగానే.. నేను ధ్యానం చేయడం వదిలి సింధుని ఉదయం 4.15కు రమ్మని చెప్పా. అప్పటి నుంచి గత ఏడాది జనవరి వరకు ఆమె అదే సమయానికి వచ్చేది. సింధు స్వతహాగా సిగ్గరి కావడంతో.. కోర్టు మధ్యలో నిల్చుని గట్టిగా అరవాలని ఒత్తిడి చేసేవాడినని, అందుకు సింధు ఏడుస్తూ నిలబడి.. ఆ తర్వాత చెవులు చిల్లులు పడేలా గట్టిగా కేక పెట్టేది' అని గోపీచంద్ చెప్పారు. ఇక, తన అకాడమీలో అప్పటికీ, ఇప్పటికీ అకాడమీలో వచ్చిన మార్పుల గురించి చెబుతూ అప్పట్లో తన అకాడమీ ముందు సైకిళ్లు, స్కూటర్లు ఉండేవని, ఇప్పుడు చాలామంది కార్లలో వస్తున్నారని గోపీచంద్ చెప్పారు.